నమస్తే తెలంగాణ
వాతావరణం
గరిష్ఠం 30.3°
కనిష్ఠం 14.2°
సిద్దిపేట
గురువారం 4, జనవరి 2018 ntnews.com ntsiddipet.com పేజీలు : 16

భూ రికార్డుల ప్రక్షాళన పూర్తి

ఎన్నో ఏండ్లుగా అపరిష్కృతంగా ఉన్న భూ చిక్కుముడులు విడిపోయాయి..! అంతుచిక్కని లెక్కలతో అన్నదాతలు పడుతున్న ఇబ్బందులు తొలిగిపోయాయి..! ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ రికార్డుల ప్రక్షాళన జిల్లాలో పూర్తయ్యింది. కోర్టు కేసులు, ఇతర వివాదాల్లో ఉన్న భూములు మినహా.. భూ సమస్యలన్నీ పరిష్కారం అయ్యాయి. జిల్లాలో 22 మండలాల్లో 383 రెవెన్యూ గ్రామాల్లో చేపట్టిన భూ రికార్డుల ప్రక్షాళనలో జిల్లా రెవెన్యూ యంత్రాంగం.. 8,23,181 ఎకరాల 38 గుంటల భూమిని క్లియర్ చేసింది. కోర్టు కేసులు, ఇతర కారణాలతో ఉన్న 60,082 ఎకరాల 22 గుంటల భూమిని పెండింగ్‌లో పెట్టింది. ప్రస్తుతం అధికారులు క్షేత్రస్థాయిలో మ్యాన్‌వల్ పహాణీలు, 1బి రికార్డులు రాయడంతో పాటు రైతుల పాసుపోర్టు సైజు ఫొటోలు, ఆధార్ నంబర్లు సేకరించే పనిలో బిజీగా ఉన్నారు. సంక్రాంతి తర్వాత పాస్‌పోర్టు లాంటి పాస్‌పుస్తకాలను అందించనున్నారు. వీటి ఆధారంగా వచ్చే వానకాలం నుంచి ప్రభుత్వం రూ. 4వేల పెట్టుబడిని ఇవ్వనున్నది. కాగా అధికారులు సెప్టెంబర్ 15 నుంచి డిసెంబర్ 31 వరకు బృందాలుగా వెళ్లి.. ఒక్కో గ్రామంలో వారంరోజుల పాటు ఉంటూ నిర్వహించిన ఈ ప్రక్షాళనలో ఏండ్లనాటి సమస్యలు కూడా తొలిగిపోవడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

-సిద్దిపేట ప్రతినిధి, నమస్తే తెలంగాణ



- వీడిన చిక్కుముడులు.. తొలిగిన రైతన్నల ఇబ్బందులు
- జిల్లాలో 8,23,181 ఎకరాల 38 గుంటల భూమి క్లియర్
- వివిధ కారణాలతో పెండింగ్‌లో ఉన్నది 60,082 ఎకరాలు
- క్షేత్రస్థాయిలో మ్యాన్‌వల్, 1బి రాసే పనిలో యంత్రాంగం
- సంక్రాంతి తరువాత కొత్త పాసు పుస్తకాలు
- వానకాలం నుంచి రైతులకు ప్రభుత్వ పెట్టుబడి..

8

అధునాతనం.. ఆదర్శం



వెజ్,నాన్‌వెజ్ మార్కెట్‌యార్డు మ్యాప్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి

- గజ్వేల్ సమీకృత మార్కెట్ నిర్మాణం ఫిబ్రవరిలోగా పూర్తి
- వేర్వేరుగా కూరగాయలు, మాంసం, పూలు, పండ్ల దుకాణాలు
- మల్లన్న సాగర్ భూ నిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం
- కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి
- సమీకృత మార్కెట్ పనులు, ఇండ్ల నిర్మాణ స్థలం పరిశీలన

16

రైతుల త్యాగాలు మరువలేనివి

- కాళేశ్వరం కాల్వల భూసేకరణకు సహకరించిన వారందరికీ న్యాయం చేస్తాం
- కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి
- బెజ్జంకి మండలం గుండారం, కల్లెపల్లి, వడ్లూరి బేగంపేట గ్రామ రైతులతో చర్చలు సఫలం

16



మిషన్-4లో 1600 చెరువులు

- రూ. 400 కోట్లతో ఉమ్మడిజిల్లా ప్రతిపాదనలు సిద్ధం
- మూడు దశల్లో 4,674 చెరువుల పునరుద్ధరణ
- రూ. 985 కోట్లతో పనుల నిర్వహణ
- జిల్లాలో రూ. 469 కోట్లతో 1,771 చెరువుల అభివృద్ధి
- ఫేజ్-4తోనే గజ్వేల్ నియోజకవర్గంలోని చెరువుల పునరుద్ధరణ పూర్తి చేస్తాం
- ఇరిగేషన్ శాఖ ఉమ్మడి జిల్లా ఎస్ఈ పద్మారావు

8

దుబ్బాక
ntnews.com ntsiddipet.com

మద్య రహిత గ్రామంగా 'ఘనపూర్'

తొగుట : మా గ్రామంలో ఈరోజు నుంచి మద్యం అమ్మకాలు, మద్యం సేవించడం నిషేధిస్తున్నాం, మా గ్రామస్తులతో కలిసి ఏకగ్రీవ తీర్మానం చేస్తున్నాం.. ఈరోజు నుంచి ఎవ్వరూ మద్యం అమ్మినా, తాగినా చట్టపరంగా చర్యలు తీసుకోవడంతో పాటు రూ.లక్ష వరకు జరిమానా విధిస్తామని ప్రమాణం చేస్తున్నాము. ఇది బుధవారం ఘనపూర్‌లో తొగుట ఎస్ఐ రంగ కృష్ణ, మండల ఉపాధ్యక్షుడు పుల్లగూర్ల ఎల్లారెడ్డి, సర్పంచ్ అక్కం స్వామిల ఆధ్వర్యంలో గ్రామస్తులు తీర్మానం చేశారు. మద్యం కారణంగా గ్రామాల్లో తరుచూ గొడవలు, కుటుంబ కలహాలు, కేసులు నమోదుకావడటంతో పాటు సమాజంలో అశాంతికి కారణమవుతుంది. సిద్దిపేట సీపీ శివ కుమార్ ఆదేశాల మేరకు తొగుట మండలంలోని గ్రామాలను మద్యపాన రహిత గ్రామాలుగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు తొగుట ఎస్ఐ రంగ కృష్ణ తెలిపారు. ఇప్పటికే మండలంలోని ఎల్లారెడ్డిపేట, కాన్గల్‌లో మద్యపాన నిషేధం అమలవుతుండగా, బుధ వారం ఘనపూర్‌లో నిషేధిస్తున్నట్లు గ్రామస్తులు తీర్మానం చేయడం సంతో షకరమన్నారు.



గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఘనపూర్ ఘనమైన నిర్ణయం

గ్రామంలో సంపూర్ణ మద్యపాన నిషే ధిస్తున్నట్లు ఘనపూర్ ప్రజలు బుధ వారం తీర్మానించారు. ఎస్ఐ రంగ కృష్ణ, మండల ఉపాధ్యక్షుడు పుల్లగూర్ల ఎల్లారెడ్డి, సర్పంచ్ అక్కం స్వామిలు, గ్రామైఖ్య సంఘం మహిళల ఆధ్వ ర్యంలో సంపూర్ణ మద్య పానం నిషేధిస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వ హించారు. అనంతరం గ్రామ పంచాయతీ వద్ద ఎస్ఐ రంగ కృష్ణ మాట్లా డుతూ ప్రజా ప్రతినిధు లతో పాటు ప్రజలు కూడా సంపూర్ణ మద్యపాన నిషేధం కోసం ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో మిగతా గ్రామాల్లో కూడా మద్య నిషేధం అమలు చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. గ్రామాల్లో నిఘా కోసం ఇప్పటికే ఏటి గడ్డ కిష్టాపూర్, తుక్కాపూర్, వెంకట్‌రావుపేట, మర్పడగ, తొగుట గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, మిగతా గ్రామాల్లో సైతం సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని వివరిం చారు. సర్పంచ్ అక్కం స్వామి మాట్లాడుతూ ఎవరైనా ఉల్లం ఘిస్తే రూ.లక్ష జరిమానా విధిస్తామని హెచ్చరించారు.


మద్యపాన నిషేధంపై తీర్మానం చేయిస్తున్న ఎస్ఐ రంగ కృష్ణ, సర్పంచ్ అక్కం స్వామి

రేపు రేకులకుంట మల్లన్న హుండీ లెక్కింపు

దుబ్బాక టౌన్ : ఈ నెల 5(శుక్రవారం)న రేకులకుంట మల్లిఖార్జున స్వామి హుండీ లెక్కింపు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో శ్రీనివాస్‌రెడ్డి తెలి పారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం మధ్యా హ్నం 12 గంటలకు హుండీ లెక్కింపు కార్యక్రమం ఆలయ చైర్మన్ బండా రి రాంచంద్రం, పాలకమండలి సభ్యులు, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

లచ్చపేటలో డబుల్ ఇండ్ల నిర్మాణ పనులు

దుబ్బాక,నమస్తే తెలంగాణ : లచ్చపేటలో డబుల బెడ్‌రూం నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ఈ నిర్మాణ పనులు ఎప్పటీక పుడు టీఆర్‌ఎస్ పార్టీ నాయకులు పర్యవేక్షిస్తున్నారు. గ్రామంలో 50 డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే రామలింగారెడ్డికి టీఆ ర్‌ఎస్ నాయకులు వై.ప్రసాద్, వంజరి నారాయణ, ఎస్.శ్రీనివాస్‌లు కృత జ్ఞతలు తెలిపారు. ఇదిలా ఉండగా, నగరపంచాయతీ వార్డు ఎస్సీ కాల నీలో 20 డబుల్ బెడ్‌రూం ఇండ్లను ఎమ్మెల్యే సోలిపేట కేటాయించడంపై లచ్చపేట ఎస్సీ నాయకులు ఆసరవి, దశరథం హర్షం వ్యక్తం చేశారు. లచ్చ పేటలో అంబేద్కర్ భవన్‌కు రూ.10లక్షలు, ఎస్సీ కాలనీలో 20 డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేశారని తెలిపారు. లచ్చపేటలో మహిళాభ వన్, అంబేద్కర్ భవన్‌ల గురించి చర్చలు జరిగాయని తెలిపారు. హను మాన్ దేవాలయం పక్కన మహిళాభవన్ నిర్మించుకునేందుకు అంగీకరిం చినట్లు తెలిపారు. డబుల్ బెడ్‌రూం ఇండ్లతో పాటు అంబేద్కర్ భవన్ మంజూరు చేసినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావే శంలో బండ రాజు, కొదారి నరేశ్, ఆస నవీన్, తదితరులు ఉన్నారు.

లచ్చపేట పాఠశాలలో సమావేశం

దుబ్బాక,నమస్తే తెలంగాణ : లచ్చపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధ వారం ఎస్‌ఎంసీ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీంద్రకు మార్ మాట్లాడుతూ టెన్త్ పరీక్షలు సమీపిస్తుండటంతో విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని, విద్యార్థుల తల్లిదండ్రులు సహక రించాలని కోరారు. సమావేశంలో ఎస్‌ఎంసీ చైర్మన్ ప్రభాకర్, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

నేడు ఉప్పర్‌పల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం

దౌల్తాబాద్ : ఉప్పర్‌పల్లిలో గురువారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వ హిస్తున్నట్లు సర్పంచ్ జోగు కిష్టయ్య తెలిపారు. శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూ ల్(చేగుంట) అధ్వర్యంలో మేడ్చల్ పుష్పగిరి కంటి దవాఖాన సహకారం తో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు జరుగుతుందన్నారు. ప్రజలు ఈ శిబిరాన్ని వినియోగం చేసుకోవాలని అయన కోరారు.


దౌల్తాబాద్ : టీపీటీఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి


దుబ్బాక : రామక్కపేట గురుకుల పాఠశాలలో పూలే జయంతి

దుబ్బాక,నమస్తే తెలంగాణ : సావిత్రిబాయి పూలే 185వ జయంతి వేడుకలను దుబ్బాక మండలంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సి పాల్ డాక్టర్.రాజునాయక్ ఆధ్వర్యంలో సావిత్రిపూలే జ యంతి వేడుకలు జరిగాయి. దేశంలో తొలి మహిళ ఉపా ధ్యాయురాలుగా పూలే ఆదర్శంగా నిలిచారని కొనియడారు. రామక్కపేటలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ తిరుపతి నాయక్ ఆధ్వర్యంలో సావి త్రిపూలే జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమాల లో కళాశాల ఉపన్యాకులు ఎం.వెంకట్‌రెడ్డి, శారద, వినోద్ కుమార్, మల్లేశం, సలీంపాష, రాజు పాల్గొన్నారు.

దుబ్బాక టౌన్ : సావిత్రిబాయి పూలే జీవితాన్ని విద్యార్థి నులు ఆదర్శంగా తీసుకోవాలని దుబ్బాక జడ్పీటీసీ ఏల్పుల గౌతమీమహేష్ అన్నారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలో టీఎ స్‌యూటీఎఫ్ నిర్వహించిన కార్యక్రమంలో జడ్పీటీసీ, ఎం ఈవో వెంకటయ్య పాల్గొనగా, సేర్వోస్ ఆధ్వర్యంలో ప్రభు త్వ బాలికల పాఠశాలలో, టీమాస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ అతిథి గృహంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో గొడ్డుబర్ల భాస్కర్, కమ్మరి రామకృష్ణ పా ల్గొని సావిత్రిబాయి చిత్రపటా లకు నివాళులర్పించారు. కార్య క్రమంలో కస్తూర్బా పాఠశాల ప్రత్యేకాధికారిణి ఆశీర్వాదం, లచ్చపేట మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుప్రియ, బాలికల ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ పుష్పవేణి, యూటీఎఫ్ మండ ల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విశ్వనాథం, బొం బాయి శ్రీను, మన్నె కృష్ణ పాల్గొన్నారు.

మిరుదొడ్డి : టీఆర్‌ఎస్, దళిత బహుజన సంఘం (డీబీ ఎఫ్)ల ఆధ్వర్యంలో సావిత్రి భాయి పూలే జయంతిని నిర్వ హించారు. సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూల మాల లు వేసి ఘనంగా నివాళ్లు అర్పించి ఏఎంసీ చైర్మన్ నంట బాపురెడ్డి, వైస్ ఎంపీపీ తుమ్మల బాల్‌రాజ్, డీబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ముత్యాల భూపాల్ మాట్లాడారు. కార్యక్రమం లో ఎంపీటీసీలు దార స్వామి, గొట్టం భైరయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ దార మల్లయ్య, సర్పంచ్ రాములు, టీఆర్‌ఎస్ నేత లు రాములు, దుర్గారెడ్డి, రాములు, రాజయ్య, స్వామి, నర్సింలు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాయపోల్ : గొల్లపల్లి ప్రాథమిక పాఠశాలల్లో బుధవారం విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి సావిత్రిబాయి పూలే జ యంతి వేడుకలను నిర్వహించారు.


దుబ్బాక టౌన్ : సావిత్రిబాయి చిత్రపటానికి జడ్పీటీసీ నివాళి


మిరుదొడ్డి : సావిత్రి బాయికి నివాళి దృశ్యం


దుబ్బాక : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

హాస్టల్ విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

దౌల్తాబాద్ : ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు బైంసా మాతా ఆశ్రమ నిర్వాహకులు మీనునీరాల బుధ వారం సుమరు 80 విద్యార్థులకు ప్లేట్లను అందజే శారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ విద్యా ర్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని, మంచి అల వాట్లను అలవర్చుకోవాలని సూచించారు. అనం తరం తహసీల్దార్ నరేందర్, ఎస్ఐ మన్నే స్వామి మాట్లాడారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ నరేం దర్, ఎంపీటీసీ మాదంశెట్టి ఉమాదేవీభద్రయ్య, బాలుర పాఠశాల హెచ్‌ఎం రుక్మిణీ, ఆశ్రమ ప్రతి నిధులు జీపీనీరాల, సబిత, ఉపాధ్యాయులు శ్రీని వాస్, బీజేపీ మండల అధ్యక్షుడు కుమ్మరి నర్సింలు, జిల్లా అధికార ప్రతినిధి మంగలి యాద గిరి తదితరులు పాల్గొన్నారు.


పేట్ల పంపిణీ చేస్తున్న నిర్వాహకులు మీనునీరాల

పథకాలను అందిపుచ్చుకోవాలి

మిరుదొడ్డి : రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామాల్లోని ప్రజలు అంది పుచ్చుకొని ఆర్థికంగా ఎదగాలని తహసీల్దార్ టి.శ్రీనివాస రావు కోరారు. బుధవారం మిరుదొడ్డిలో వైకుంఠ ధామం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లా డుతూ ప్రజందరూ కుల మతాలకు అతీతంగా శవ దహనం చేసుకోవడానికి ప్రభుత్వం గ్రామాల్లో రూ.10 లక్షల నిధులతో సకల సౌకర్యాల కల్పిస్తూ వైకుంఠ ధామాలను నిర్మిస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశ పెడుతున్న ప్రతి పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుంటే లాభాలు చేకూరుతా యని సూచించారు. తహసీల్దార్ వెంట గ్రామ వీఆర్వో శ్రీనివాస్ రావు ఉన్నారు.

కిలిమంజారో జ్యోతికి సన్మానం

దుబ్బాక టౌన్ : కిలిమంజారో పర్వతాన్ని అధిరో హించిన పీఈటీ జ్యోతిని బుధవారం దుబ్బాకలో జడ్పీటీసీ ఏల్పుల గౌతమీమహేష్ దంపతులు ఘ నంగా సన్మానించారు. రాష్ట్రం గర్వపడేలా పీఈటీ జ్యోతి కృషి చేశారని అభినందించారు.


జ్యోతిని సన్మాస్తున్న జడ్పీటీసీ దంపతులు

విద్యార్థుల సామర్థ్యంపై అధ్యయనం

దౌల్తాబాద్/రాయపోల్ : వెనుకబడిన విద్యార్థు లకు త్రీఆర్‌సీ ప్రోగ్రాం ద్వారా నేర్చుకున్న పురో గతిని అధ్యయనం చేస్తు న్నట్లు రాష్ట్ర పరిశీలకుడు శ్రీనివాస్ అన్నారు. బుధవారం దౌల్తాబాద్ కేజీవిబీ పాఠశాల, ప్రాథమిక పాఠశాల, జడ్పీ ఉన్నత పాఠశాల, రాయపోల్ ప్రాథమిక పాఠశాల, అనాజీపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలలో త్రీఆర్‌సీ, అభ్యసనాభివృద్ధి ప్రగతి వివరాలు, నిరంతర సమగ్ర మూల్యాం కన, పాఠశాల విద్యార్థుల బ్యాగుల బరువు తదితర అంశాలపై అధ్యయనం చేస్తున్నట్లు చెప్పారు. ఆయన వెంట ఎంఈవో నర్సవ్వ, కేజీవిబీ పాఠశాల హెచ్‌ఎం అనురాధ, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం జగన్, సీఆర్పీలు రాజు, చంద్రమౌళి, కుమార్ ఉన్నారు.


త్రీఆర్‌సీ అమలును పరిశీలిస్తున్న శ్రీనివాస్

నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

మిరుదొడ్డి : హరితహారంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించాల్సిన బాధ్యత ఈజీఎస్ సిబ్బందిపై ఉందని ఎంపీడీవో మల్లిఖార్జున్ అన్నారు. బుధవారం ఈజీఎస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ప్రజలకు ఉపాధి హామీ పనులను కల్పించాల్సిన బాధ్యత ఈజీఎస్ సిబ్బందిపైనే ఉందన్నారు. మొక్కలు చనిపోతే ఫీల్డ్ అసిస్టెంట్ బాధ్యత వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో కొండల్ రెడ్డి సిబ్బంది ఉన్నారు.

స్వయం ఉపాధి, పంట రుణాలకు ప్రాధాన్యత..

■ లీడ్ బ్యాంకు మేనేజర్ లక్ష్మీప్రసాద్
■ గజ్వేల్, జగదేవ్‌పూర్, దౌల్తాబాద్ మండలాల బ్యాంకర్లతో సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న లీడ్ బ్యాంకు మేనేజర్ లక్ష్మీప్రసాద్

గజ్వేల్ రూరల్ : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం రైతులకు పంట రుణాలతో పాటు, స్వయం ఉపాధి రుణాలకు రాష్ట్రప్రభుత్వం పెద్దపీట వేస్తుందని లీడ్ బ్యాంకు మేనేజర్ లక్ష్మీప్రసాద్ అన్నారు. బుధవారం గజ్వేల్‌లో గజ్వేల్, జగదేవ్‌పూర్, దౌల్తాబాద్ మండలాల బ్యాంకర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మూడు మండలాల పరిధిలోని బ్యాంకుల మేనేజర్లు పాల్గొని.. ఇప్పటివరకు పంపిణీ చేసిన రుణాల వివరాలను ఆయనకు వెల్లడించారు. భవిష్యత్ లక్ష్యాలు, బకాయిల వసూళ్ల గురించి చర్చించారు.

ఈ సందర్భంగా లీడ్ బ్యాంకు మేనేజర్ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ.. రైతులకు పంట రుణాలను రెన్యూవల్ చేయాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు. పంట రుణాలు ఇవ్వడంలో రైతులకుఇబ్బందులు కలిగించొద్దని సీఎం, మంత్రి ఆదేశాలున్నాయని, రుణాలు అవసరమైన రైతులకు వెంటనే ఇవ్వాలన్నారు. అలాగే, ప్రధానమంత్రి స్వయం ఉపాధి కార్యక్రమం క్రింద అర్హులైన వారికి వెంటనే రుణాలను ఇవ్వాలని బ్యాంకు మేనేజర్లకు సూచించారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు వీలైనంత ఎక్కువ రుణాలు ఇవ్వడంతో పాటు రికవరీకి కూడా కృషి చేయాలన్నారు. ఇందుకు ఐకేపీ సిబ్బంది బ్యాంకర్లకు సహకరించాలని సూచించారు. కాగా, అన్ని బ్యాంకుల మేనేజర్లు నగదు నిల్వలు తగ్గాయని, దీనివల్ల ఇబ్బందులు పడు తున్నామన్నారు. నగదు సమస్య జిల్లా మొత్తం ఉందని సమస్య పరిష్కారానికి వీలైనంత త్వరలో నగదు నిల్వ సమస్య పరిష్కారం చేస్తామని లీడ్ బ్యాంక్ మేనేజర్ తెలిపారు. కార్యక్రమంలో నాబార్డు ఏజీఎం రమేశ్, డైరెక్టర్ రాజు, డీఆర్‌డీఏ ఏపీడీ శ్రీనివాస్, ఏవో ప్రవీణ్‌కుమార్, ఎస్‌భీఐ ఏడీబీ మేనేజర్ సముద్రాల కృష్ణ, గజ్వేల్, జగదేవ్‌పూర్, రాయపోల్ మండలాల బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.

ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు రాబట్టాలి

■ జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారి నర్సింలు

మిరుదొడ్డి : విద్యార్థుల నుంచి ఇంటర్ వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని, ఇందుకు కళాశాల లెక్చరర్లు కృషి చేయాలని ఇంటర్మీడియట్ బోర్డు జిల్లా అధికారి (డీఐడీవో) నర్సింలు అన్నారు. బుధవారం మిరుదొడ్డిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న కంప్యూటర్ శిక్షణపై ఆరా తీసి విద్యార్థుల హాజరు పట్టిక, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఐఈవో మాట్లాడుతూ.. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా లెక్చరర్లు విద్యార్థులకు విద్యాబోధనలు చేయాలని సూచించారు. విద్యార్థులు ప్రతిరోజు కళాశాలకు హాజరై విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో ఉండాలని సూచించారు. డీఐఈవో వెంట కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఉన్నారు.

7న రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ భవన్‌లో ముగ్గుల పోటీలు

సిద్దిపేట అర్బన్ : రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ భవన్‌లో వాసవీ, వనితా క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 7న ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు వాసవీ క్లబ్ అధ్యక్షుడు శివ్వా శ్రీనివాస్ తెలిపారు. ముగ్గుల పోటీల్లో పాల్గొనే వారు మార్కండేయ దేవాలయం పక్కన వేద సింధూరి ఫ్యాషన్స్, వైశ్య భవన్‌లో సంప్రదించాలన్నారు.

మర్పడ్గ పాఠశాలలో రాష్ట్ర పరిశీలకులు


ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలిస్తున్న దృశ్యం

కొండపాక : మండల పరిధిలోని మర్పడ్గ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తెలంగాణ రాష్ట్ర పర్యవేక్షణ బృందం కో ఆర్డినేటర్ రమేష్‌రావు, జిల్లా మానిటరింగ్ బృందం సభ్యుడు శ్రీనివాస్‌లు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పలు విషయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అభ్యసనాభివృద్ధి కార్యక్రమంలో ప్రారంభ, అంత్య పరీక్ష వివరాలు, సీసీఈ వివరాలు, మూడు ఫార్మట్ పరీక్ష ఫలితాలు, ప్రగతి పత్రాల నమోదు.. జారీ చేసిన వివరాలను సమగ్రంగా పరిశీలించారు. ఉపాధ్యాయుల బోధనేతర పనుల్లో పాల్గొనడం లేదని ధ్రువీకరించారు. విద్యార్థుల పుస్తకాల బరువు ఎంత ఉందనే విషయాన్ని పరిశీలించారు. అలాగే, మండలంలోని జప్తినాచారం ప్రభుత్వ పాఠశాల, కొండపాకలోని కేజీవీబీ పాఠశాలలను సదర్శించారు. ఈ నెల 4న సాయంత్రం 4గంటలకు డీఈవో కార్యాలయంలో ఎంఈవోలతో సమీక్ష సమావేశం జరుగుతుందని తెలిపారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

■ డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి ■ దమ్మక్కపల్లిలో రోడ్డు పనులు ప్రారంభం

కొండపాక : గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా సీఎం కేసీఆర్ పని చేస్తున్నారని డీసీసీబీ చైర్మన్ దేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని దమ్మక్కపల్లి నుంచి పిట్టల వాడ వరకు నిర్మించనున్న రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభు త్వం కోట్ల రూపాయలను మంజూరు చేస్తూ అభివృద్ధి చేస్తుందన్నారు. గ్రామాల్లోని కనీస వసతులతోపాటు రోడ్డు రవాణా సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ప్రయాణాలకు ఇబ్బందుల్లేకుండా ఉండడం కోసం సింగిల్ రోడ్లను డబుల్ రోడ్లుగా మారుస్తుందన్నారు. గ్రామీణ ప్రాంత రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసింద న్నారు. గతంలో దమ్మక్కపల్లి నుంచి పిట్టల వాడకు వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడేవారని, రోడ్డు అభివృద్ధితో ప్రజల ఇబ్బందులు తీరుతాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ భూలక్ష్మి, ఎంపీటీసీ లక్ష్మి, బాలమణి, నాయకులు మల్లేశం, రాజు తదితరులు పాల్గొన్నారు.


రోడ్డు పనులను ప్రారంభిస్తున్న డీసీసీబీ చైర్మన్ దేవేందర్‌రెడ్డి

ఉపాధి హామీ పనులన్నీ పూర్తి చేయాలి

■ అధికారులకు డీపీవో సురేశ్‌బాబు, డీఆర్‌డీఏ పీడీ ఏగొండ స్వామి ఆదేశం


వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ ఏగొండ స్వామి

కలెక్టరేట్, నమస్తే తెలంగాణ : జాతీయ ఉపాధి హామీ పథకంలో ఏజెండా అంశాలలోని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డీపీవో సురేశ్‌బాబు, డీఆర్‌డీఏ పీడీ ఏగొండ స్వామిలు అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లాలోని ఎంపీడీవోలు, ఏపీవోలు, టీఏలు, ఈవోఆర్‌డీలు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు.

రోజువారీగా లేబర్ రిపోర్టు, బడ్జెట్ అనుగుణంగా పనుల నిర్వహణ, కూలీల రిజక్ట్ పేమెంట్లు, 15 రోజులుగా పెండింగ్‌లో ఉన్న కొలతలు, ఎఫ్‌టీవో అప్‌లోడింగ్ స్టేటస్, గ్రామాల్లో పని ప్రదేశంలో బోర్డుల ఏర్పాటు, రిజిష్టర్ల నిర్వహణ, జాబ్‌కార్డులు, జియోట్యాగింగ్, హరితహారంతోపాటు వైకుంఠధామాలు, డంపింగ్‌యార్డులు, ఇంకుడు గుంతలు, మరుగుదొడ్ల నిర్మాణాలు, శానిటేషన్, గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, వికలాంగుల ట్రైసైకిళ్ల ఉపయోగం, గ్రామ సభలు, టాక్స్ కలెక్షన్లు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. వివిధ అభివృద్ధి పనులను గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

సావిత్రిబాయి పూలే..

ఆశయాలను కొనసాగించాలి

■ జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి

చిన్నకోడూరు : సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగించాలని జిల్లా విద్యాధికారి విజయలక్ష్మి అన్నారు. మండలంలోని అల్లీపూర్ కస్తూర్బా పాఠశాలలో బుధవారం నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం విద్యార్థులకు కాస్మోటిక్ కిట్లను అందజేశారు. అలాగే, విద్యార్థులకు వండిపెడుతున్న నిత్యావసర సరుకులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్‌వో శారద, టీచర్లు పాల్గొన్నారు.


సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేస్తున్న డీఈవో

Who is sitting opposite to F ?

For Feedback...
vijetha.nt@gmail.com



విజేత

Model Paper

Directions (1-5): In the following questions, the symbols $, %, @, © and * are used with the following meaning as illustrated below:
'P % Q' means 'P is neither greater than nor smaller than Q'.
'P $ Q' means 'P is neither smaller than nor equal to Q'.
'P © Q' means 'P is neither greater than nor equal to Q'.
'P * Q' means 'P is not greater than Q'.
'P @ Q' means 'P is not smaller than Q'.
Now in each of the following questions, assuming the given statements to be true, find which of the three conclusions I, II and III given below them is/are definitely true and give your answer accordingly.

Q1. Statements: V © K, K @ B, B $ M
Conclusions:
I. V © BII. M © KIII. M © V
(a) None is true (b) Only I is true (c) Only II is true (d) Only III is true (e) Only II and III are true

Q2. Statements: D * R, R % F, F $ T
Conclusions:
I. F % DII. F $ DIII. T © R
(a) Only I is true (b) Only II is true (c) Only III is true (d) Only either I or II is true (e) Only either I or II and III are true

Q3. Statements: N @ D, D * K, K $ A
Conclusions:
I. K @ NII. A © DIII. N $ A
(a) None is true (b) Only I is true (c) Only II is true (d) Only III is true (e) Only II and III are true

Q4. Statements: K @ T, T $ N, N © R
Conclusions:
I. R $ KII. N * KIII. K $ N
(a) None is true (b) Only I is true (c) Only II is true (d) Only III is true (e) Only II and III are true

Q5. Statements: W % K, K © F, D $ F
Conclusions:
I. D $ KII. D $ WIII. F @ W
(a) Only I and III are true (b) Only I and II are true (c) Only II and III are true (d) All I, II and III are true (e) None of these

Directions (6-10): Study the following arrangement carefully and answer the questions given below:
4 K @ 1 E F © 2 H D % 3 8 B I M 6 * U W Y 5 $ 9 G J # 7 A

Q6. Which of the following is the eighth to the left of the nineteenth from the left end of the above arrangement?
(a) % (b) U (c) D (d) # (e) None of these

Q7. How many such consonants are there in the above arrangement, each of which is immediately preceded by a letter and immediately followed by a number?
(a) None (b) One (c) Two (d) Three (e) More than three

Q8. Four of the following five are alike in a certain way based on their positions in the above arrangement and so form a group. Which is the one that does not belong to that group?
(a) F 2 © (b) J G $ (c) W 5 Y (d) D 3 % (e) 5 9 $

Q9. If all the numbers in the above arrangement are dropped, which of the following will be the fourteenth from the left end?
(a) M (b) % (c) D (d) W (e) None of these

Q10. How many such symbols are there in the above arrangement, each of which is immediately preceded by a letter and immediately followed by a number?
(a) None (b) One (c) Two (d) Three (e) More than three

Directions (11-15): Study the following information carefully and answer the questions given below:
Eight persons, viz A, B, C, D, E, F, G and H are sitting around a circular table facing towards the centre of the table but not necessarily in the same order. Each of them has a different age viz. 21, 32, 19, 25, 27, 33, 20 and 16 but not necessarily in the same order.
A, who is16 year old, sits third to the left of E. The one who is 20 year old sits on the immediate right of A. D, who is 32 year old, sits second to the right of B. B does not sit adjacent to E. C, who is 19 year old, sits exactly in the middle of
the one who is 27 year old and the one who is 20 year old. G is 21 year old and sits second to the left of H who is 33 year old.

Q11. Who sitting third to the right of D?
(a) C (b) E (c) G (d) B (e) None of these

Q12.Who is sitting exactly between G and H?
(a) The one who is 27 year old (b) The one who is 32 year old (c) The one who is 25 year old (d) The one who is 21 year old (e) None of these

Q13. Who is sitting opposite to F?
(a) B (b)A (c) C (d) D (e) None of these

Q14. Who is sitting third to the right of a person who is 20 year old?
(a) The one who is 27 year old (b) The one who is 21 year old (c) The one whois 19 year old (d)The one who is 16 year old (e) None of these

Q15 If G is related to H, and H is related to A, in the same way, F is related to?
(a) A (b) B (c) D (d) E (e) None of these

Directions (16-20): Read the following information carefully and answer the questions given below:
A word and number arrangement machine when given an input line of words and numbers rearranges them following a particular rule and generates stepwise outputs till the arrangement is complete following that rule.Following is an illustration of input and steps of rearrangement till the last step.

Input: he 65 will 17 punish 39 all 23 those 45 kite 42
Step I: 650 he will punish 39 all 23 those 45 kite 42 171
Step II: will 650 he punish 39 23 those 45 kite 42 171 all
Step III: 452 will 650 he punish 39 those kite 42 171 all 233
Step IV: those 452 will 650 punish 39 kite 42 171 all 233 he
Step V: 424 those 452 will 650 punish kite 171 all 233 he 395
Step VI: punish 424 those 452 will 650 171 all 233 he 395 kite
And Step VI is the last step of the input.
As per the rules followed in the above steps, find out the answer to each of the questions given below:
Input: term 75 made 69 by 19 strong 31 from order 49 53

Q16. In which step the elements 'strong from order' found in the same order?
(a) Step I (b) Step II (c) Step III (d) Step VI (e)None of these

Q17. In step IV, which of the following word/number would be at 3rd position to the left of 4th from the right end?
(a) Order (b) 53 (c) made (d) term (e) None of these

Q18. What is the difference of numbers which is obtained by third from left end in step III and the number which is obtained in extreme right in Step I?
(a) 561 (b) 559 (c) 560 (d) 562 (e) 557

Q19. Which of the following would be the step II after arrangement?
(a) 750 term made 69 strong 31 from order 49 53 191 by (b) term 750 made 69 strong 31 from order 49 53 by 191 (c) term 750 made strong 69 31 from order 49 53 191 by (d) term 750 made 69 strong 31 from order 49 53 191 by (e) None of these

Q20. In step IV, 'strong ' is related to 'term' and '53' is related to 'by'. In the same way '191' is related to?
(a) 692 (b) made (c) from (d) 313 (e) None of these

Bank Specialist Officers Exam Special

Directions(21-25): Read the following information and answer the questions that follow:
Seven teachers A, B, C, D, E, F and G are teaching seven subjects History, Geography, Physics, Chemistry, Maths, Biology and English from Monday to Friday. Each teacher teaches a different subject and not more than two subjects are taught on any one of the days. Chemistry is taught by B on Tuesday. D teaches on Friday but neither Geography nor Physics. F teaches History but neither on Thursday nor on Friday. A teaches English on the day on which History is taught. C teaches Maths on Monday. Geography and Chemistry are taught on the same day. G teaches on Thursday.

Q21. English is taught on which day?
(a) Wednesday (b) Monday (c) Tuesday (d) Data inadequate (e) None of these

Q22. Which of the following subjects is taught by 'G'?
(a) Biology (b) Geography (c) Physics (d) Chemistry (e) None of these

Q23. Geography is taught on which day?
(a) Monday (b) Tuesday (c) Wednesday (d) Thursday (e) None of these

Q24. Which subject is taught on Friday?
(a) Physics (b) History (c) Geography (d) Biology (e) None of these

Q25. Which of the following pairs of persons teaches on Tuesday?
(a) B and D (b) A and B (c) B and F (d) B and E (e) None of these

Directions (26-28): Study the following information carefully and answer the given questions:
P,Q,R,S,T,U,V,W,X and Y are ten members of the family. P is married to Y. Q is daughter of X. Y and X are brothers. T is sister of Q. U is mother in law of P. X is the son of V. R is the mother of T. S is the son of R. W is the mother in law of Y.

Q26.How is P related to W?
(a) Uncle (b)Aunt (c) Father (d) Mother (e) Daughter

Q27.How many female members are there in the family?
(a) Six (b) Five (c) Three (d) Two (e) Seven

Q28.How is U related to Q?
(a) Grandfather (b) Sister (c) Grandmother (d) Mother(e) Daughter

Direction (29-30): Study the following information carefully and answer the given questions:
Shobha goes 5 km west from point P and then she take right turn and walk 4km . Again she take right turn and walk 10 km and reach point Q. From Q she take left turn and walk 3km. Again she take left turn and walk 4km and reach point R. From R she walk 7km south and reach point S.

Q29. What is distance between P and S?
(a) 1m (b) 2km (c) 3km (d) 1km (e) None of these

Q30. Point P is in which direction with respect to point R?
(a) South-West (b) North-west (c) West (d)Can not determine (e) None of these

Directions (31–35): In each question below are given some statements followed by two conclusions numbered I and II.
You have to take the given statements to be true even if they seem to be at variance with commonly known facts. Read all the conclusions and then decide which of the given conclusions logically follows from the given statements, disregarding commonly known facts. Give answer

G.RamaKrishna
Reasoning Faculty
Raghavendra Coaching Centre,
Ameerper, Hyd
9247345095



(a) If only conclusion I follows. (b) If only conclusion II follows. (c) If either conclusion I or II follows.
(d) If neither conclusion I nor II follows. (e) If both conclusions I and II follow.

Q31. Statements:
Some light is green. No green is tree. Some tree is pen.
Conclusions:
I. Some light is not tree. II. All tree being light is possibility.

Q32.Statements:
All mouse is laptop. Some laptop is sony.
No sony is xiomi.
Conclusions:
I. Some mouse is sony. II. Some mouse is not xiomi.

Q33.Statements:
Some rural is gramin. All gramin is bank. No gramin is gomti.
Conclusions:
I. Some rural is not gomti. II. No bank is gomti.

Q34.Statements:
Some kashi is baroda. All kashi is prathma. No baroda is aryavart.
Conclusions:
I. All aryavart being prathma is possibility. II. All kashi being prathma is possibility.

Q35.Statements:
Some jeans is shirt. Some shirt is red. All red is light.
Conclusions:
I. Some jeans are red. II. All light being red is a possibility.

Directions (36-40): Study the information and answer the following questions:
In a certain code language
"house are expected thinks" is coded as " 5JG 7DV 2QZ 4RS"
"criticism helps and policy" is coded as " 5BK 2MZ 4OS 8RX "
"opposition leader said about" is coded as " 4TZ 3HH 5DO 9NL "

Q36. What is the code for 'government' in the given code language?
(a) 7MT (b) 9NT (c) 9JT (d) 9MT (e)None of these

Q37. What is the code for 'speaks' in the given code language?
(a) 15JH (b) 5KH (c) 5JI (d) 5PH (e)None of these

Q38. What is the code for 'chair' in the given code language?
(a) 4HX (b) 13HX (c) 3IX (d) 3HD (e)None of these

Q39.What is the code for 'argument' in the given code language?
(a) 7NZ (b) 17MZ (c) 7MZ (d) 7MO (e)None of these

Q40. What is the code for 'immediately' in the given code language?
(a) 9KR (b) 10KR (c) 10LR (d) 11KR (e)None of these

KEY
1-C 2-E 3-A 4-D 5-B 6-A 7-C 8-B 9-D 10-E 11-A 12-C 13-A 14-B 15-D 16-C 17-A 18-B 19-D 20-D 21-A 22-C 23-B 24-D 25-D 26-E 27-A 28-C 29-D 30-A 31-E 32-D 33-A 34-A 35-B 36-D 37-E 38-A 39-C 40-B

World Economic Forum invites KTR

- Industries Minister KT Rama Rao has been invited by the World Economic Forum (WEF) to take part in its annual meeting. The meeting is expected to see about 2,000 members participating from across the world. They include researchers working to usher in fourth industrial revolution, policy makers and businessmen. The event will also be attended by science and technology, innovation, electronics and communications and IT Ministers. The forum has asked Rao to speak on the efforts being made to make Hyderabad a startup capital, implementation of water and broadband grid under the Mission Bhagiratha.

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

The new director of SFIO is ?

Current Affairs

1) **In which state, the 171st Araadhanai Music Festival (AMF) has started?**
a. Tamilnadu b. Karnataka
c. Kerala d. Andhra Pradesh
2) **The new Foreign Secretary of India is..?**
a. Priya Purushottam
b. Vijay Keshav Gokhale
c. Anjana Chaturvedi
d. Manohar Mehta
3) **Shiv Kapur has won the Royal Cup at Pattaya recently. He is a … ?**
a. Badminton player b. Cricketer
c. Golfer d. Squash player
4) **Which state has become second state in the North East after Sikkim to achieve the status as Open Defecation Free (ODF) state?**
a. Andhra Pradesh b. Nagaland
c. Tripura d. Arunachal Pradesh
5) **The mini-ministerial meeting of WTO members from both rich and developing nations will be hosted by which country in February 2018 to revitalize the multi-lateral trade body?**
a. India b. Australia
c. Norway d. Bhutan
6) **Name the country that has launched the world's largest human genome research project ?**
a. Japan b. China
c. Bhutan d. India
7) **Uttar Pradesh will be the theme state for which edition of Surajkund International Crafts fair?**
a. 30th b. 31st c. 32nd d. 34th
8) **Jitu Rai , won gold in men's senior 50m pistol event at which edition of National Shooting Championships Competition (NSCC-2017)?**
a. 59th b. 60th c. 63rd d. 61st
9) **Which country has officially confirmed withdrawal from United Nations Educational, Scientific and Cultural Organization (UNESCO) after USA recently?**
a. Israel b. Iran
c. Italy d. India
10) **The new President of the Indian Council of Cultural Relations (ICCR) is ….?**
a. Vijay kumar
b. Vinay Sahasrabuddhe
c. Vinod Kaparti
d. Varun Kambhapati
11) **Which anniversary of First Flag Hoisting Day has celebrated in Andaman and Nicobar Islands on December 30, 2017?**
a. 70th b. 71st c. 74th d. 78th
12) **Among the following, who has been named as the Globe Soccer's Best Player for the year 2017?**
a. Lionel Messi b. Franck Ribéry
c. Micheal missey d. Christiano Ronaldo
13) **Viswanathan Anand, Indian chess Grand Master , has won ……. in the 2017 World Blitz Chess Championship at Riyadh, Saudi Arabia recently?**
a. Bronze b. Silver



c. Gold d. None
14) **Which session of the Indian History Congress (IHC) has started at the Jadavpur University campus in Kolkata, recently?**
a.77th b.78th c.79th d.80th
15) **India's first bitcoin trading app for transacting in virtual currencies will be launched by……?**
a. Mercury exchange
b. Jupiter exchange
c. Pluto exchange
d. Neptune exchange
16) **As per latest report by CARE Ratings, India's rank on a list of countries with highest Non-performing Assets (NPA) levels is ………..?**
a. 2nd b. 3rd c. 4th d. 5th
17) **In which state recently, The 25th edition of National Children Science Congress (NCSC-2017) has started ?**
a. Gujarath b. Kerala
c. Karnataka d. Sikkim
18) **Name the newly appointed joint secretary in Prime Minister's Economic Advisory Council (PMEAC)?**
a. Sudhesh jadhav
b. Sumita Misra
c. Amith pardhiv
d. Ankush goel
19) **The new director of Serious Fraud Investigation Office (SFIO) is …..?**
a. Neeraj chary
b. Sudhesh garg
c. Amardeep Singh Bhatia
d. Naresh shukla
20) **Which Bollywood Actress has been named PETA's Person of the Year 2017 ?**
a. Deepika padukone
b. Kareena Kapoor
c. Kajal Agarwal
d. Anushka Sharma
21) **Who has won women's 25m pistol gold at the 61st National Shooting Championship (NSCC-2017)?**
a. Anisa Sayyed
b. Amisha pardhu
c. Ananya Sharma
d. Ankita arora
22) **Which veteran singer among the following, has been selected for the prestigious 2017 Harivarasanam award, instituted by the Kerala government?**
a. Janaki b. Chitra
c. Susheela d. Shreya Ghoshal

Lok Sabha passes triple talaq bill

- Lok Sabha Passed the triple talaq Bill on 28th December. The Muslim Women (Protection of Rights on Marriage) Bill, 2017, which prohibits divorce by pronouncing instant talaq, or talaq-e-biddat, was passed. The bill allows the victim to approach a magistrate to seek "subsistence allowance" for herself and minor children. All kinds of instant triple talaq - spoken, in writing or by electronic means, such email, text message or WhatsApp - would be illegal and void.



Raghunath Pavan Kumar
Kautilya careers,
Hyderabad



23) **The new Director General of Narcotics Control Bureau (NCB) is ………….?**
a. Mandeep shukla b. Ajay verma
c. Abhay d. Abhuday
24) **According to the report " 2018 World Economic League Table", which country will overtake the United Kingdom and France in 2018 to become the world's fifth-largest economy in terms of the United States dollar.?**
a. China b. Japan
c. Myanmar d. India
25) **Which Smart phone manufacturer has recently launched its 'Bill Payments' on its flagship payments service , in partnership with Axis Bank. ?**
a. Samsung b. Micromax
c. Redmi d. None
26) **The well-known Indian author, an inspirational speaker and storyteller, has been felicitated by the Writers and Publishers of Sri Lanka in Colombo for his contribution to children's literature. Name him/her?**
a. Parthasarathy
b. Ramendra Kumar
c. Rajendra kumar
d. Raghunatha chary
27) **President Ram Nath Kovind has formally inaugurated the 100th annual conference of Indian Economic Association (IEA) at Acharya Nagarjuna University (ANU).In which state the university is?**
a. Andhra Pradesh
b. Tamilnadu
c. Telengana
d. Karnataka
28) **The 2018 ASEAN-India Pravasi Bharatiya Divas was celebrated in … ?**
a. Paris b. Singapore
c. London d. Hongkong
29) **In which country, The world's tallest and longest glass floor bridge has been opened?**
a. Japan b. Bangladesh
c. China d. India
30) **India's first runway on 'Sea Bridge' will come up in which state/UT?**
a. Puducherry
b. Andaman and nicobar
c. Delhi
d. Lakshadweep

ANSWERS

1-a	2-b	3-c	4-d	5-a	6-b
7-c	8-d	9-a	10-b	11-c	12-d
13-a	14-b	15-c	16-d	17-a	18-b
19-c	20-d	21-a	22-b	23-c	24-d
25-a	26-b	27-a	28-b	29-c	30-d

పెద్దగండి చెరువుకు మహర్దశ

■ ఎల్లాయిపల్లిలోని చెరువు పునరుద్ధరణకు రూ.కోటి 12 లక్షల నిధులు మంజూరు
■ మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక చొరువ
■ ఆనందం వ్యక్తం చేస్తున్న ఆయకట్టు రైతులు


ఎల్లాయిపల్లిలోని పెద్దగండి చెరువు

చిన్నకోడూరు : ఊరి చెరువే గ్రామానికి బతుకుదెరువు. చెరువు గ్రామాభివృద్ధికి సూచికగా మారింది. ఇదంతా గతం. జనాభా భారీగా పెరుగుతుండడంతో గ్రామాల్లో చెరువుల రూపురేఖలే మారాయి. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రంలో చెరువులకు పూర్వ వైభవం తెచ్చే దిశగా టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా మిషన్ కాకతీయ పథకాన్ని ప్రారంభిం చింది. ఇందులోనే భాగంగా భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్ రావు ఆయా గ్రామాల్లో చెరువులకు పుష్కలంగా నిధులు మంజూరు చేసి అభి వృద్ధి పరిచారు. కాకతీయుల కాలం నాటి చెరువులకు పూర్వవై భవం తీసుక వస్తు న్నారు. చిన్నకో డూరు మండలం చెలుకలపల్లి మధిర గ్రామం ఎల్లాయిపల్లిలోని పెద్దగండి చెరువుకు మంత్రి హరీశ్ రావు రూ.కోటి 12 లక్షలు పునరుద్ధ రణకు నిధులు మంజూరు చేశారు.

ఎల్లాయిపల్లిలో ఎన్నో ఏండ్లుగా అభివృద్ధికి నోచుకోని పెద్దగండి చెరువుకు.. మంత్రి హరీశ్‌రావు నిధులు మంజూరు చేయడంతో మహర్దశ రానుంది. 4వ విడత మిషన్ కాకతీయలో పెద్దగండి చెరువుకు రూ.కోటి 12 లక్షలతో పునరుద్ధరణ పనులు చేపట్టనున్నారు. ఈ నిధులతో 5 కిలోమీటర్ల కట్ట వెడల్పు, అలుగు కింది భాగంలో వంతెన నిర్మాణం చేస్తూ కట్ట లోపలి భాగంలో రాతి తెట్టెతో పాటు రైతుల పొలాల్లోకి సాగునీరు వెళ్లేలా కాల్వ నిర్మాణ పనులు, 2 వంతెనలు నిర్మించనున్నారు. పెద్దగండి చెరువు కింద సుమారు 250 ఎకరాల ఆయకట్టు ఉంది. ఈ చెరువు పునరుద్ధరణతో ఆయకట్టు అంతా పచ్చని పంట పొలాలతో సస్యశ్యామలంగా మారడంతో పాటు భూగర్భ జలాలు పెరగనున్నాయి. త్వరలో పనులను మంత్రి హరీశ్‌రావు ప్రారం భించనున్నారు.

హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామ రైతులు..

ఎన్నో ఏండ్లుగా పెద్దగండి చెరువు అభివృద్ధికి నోచుకోలేదు. గత పాలకులు చెరు వుల పునరుద్ధరణకు ఏనాడు నిధులు కేటాయించ లేదు. తెలంగాణ ప్రభుత్వం చెరు వులు, కుంటలను మరమ్మతులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి నిధులు కేటాయిస్తుంది. ఈ నేపథ్యంలో మంత్రి హరీశ్‌రావు పెద్దగండి చెరువుకు నిధులు మంజూరు చేయడంతో ఎల్లాయిపల్లి రైతులందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మంత్రి హరీశ్‌రావు సార్‌కు కృతజ్ఞతలు



పాతకాలంలో పెద్దగండి చెరువులో నీళ్లు బాగా ఉండేవి. చాలా ఏండ్ల నుంచి చెరువును పట్టించుకోలేదు. దీంతో చెరువు కనిపించకుండా తుమ్మ, కంప చెట్లతో నిండింది. వానలు బాగా పడినా చెరువులో నీళ్లు ఉండవు. చెరువు పనులకు మంత్రి హరీశ్‌రావు సార్ పైసలు ఇచ్చారు. దీంతో రైతులకు మంచి జరుగుతది. రైతులందరి తరపున హరీశ్‌రావు సార్‌కు ధన్యవాదాలు.

– అవుదుర్తి మల్లవ్వ (ఉప సర్పంచ్, ఎల్లాయిపల్లి)

అభివృద్ధి పనులను పరిశీలించిన చైర్మన్


నర్సపురంలో పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి

సిద్దిపేట అర్బన్ : మున్సిపాలిటీ లోని నర్సపురం 8వ వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులను బుధవారం మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డిలు పరిశీలించారు. వార్డులో పర్యటించి, సమస్యలు తెలుసుకున్నారు. వార్డులో జరిగే అభివృద్ధి పనులను వేగవంతం చేయాలన్నారు. ముఖ్యంగా స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా వార్డులో పరిశుభ్రత పాటించాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నర్సింలు, డీఈ లక్ష్మణ్, ఏఎస్ఐ సత్యనారాయణ, ఏఈ రంజిత్ ఉన్నారు.

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

జడ్పీ వైస్ చైర్మన్ సారయ్య ■ పాలమాకులలో గ్రామజ్యోతి సభ

నంగునూరు : భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు కృషితో గ్రామాలన్నీ ప్రగతి బాటలో పయనిస్తున్నాయని జడ్పీవైస్ చైర్మన్ రాగుల సారయ్య పేర్కొన్నారు. మండలంలోని పాలమాకులలో సర్పంచ్ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామజ్యోతిలో భాగంగా బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సారయ్య మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామాల్లో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. గ్రామాభివృద్ధిపై గ్రామజ్యోతి కమిటీ ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ప్రాధాన్యత క్రమంలో పనులు చేపట్టాలని సూచించారు. గ్రామాభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాబు, గ్రామజ్యోతి కమిటీ సభ్యులు ఉన్నారు.

వైభవంగా సీతారామచంద్రస్వామి కల్యాణం


ఆలయంలో కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు, భక్తులు

కలెక్టరేట్, నమస్తే తెలంగాణ : పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకొని రామరాజు రావిచెట్టు హనుమాన్ ఆలయంలో సీతారామచంద్ర స్వామి కల్యాణాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం 5 గంటలకు అభిషేకం, తిరుప్పావై సేవా కాలం నిర్వహించి 11 గంటలకు స్వామివారి కల్యాణాన్ని కృష్ణమాచార్యులు నిర్వహించారు. రామరాజు హనుమాన్ మహిళా గోష్ఠి ఆధ్వర్యంలో రామాయణ పారాయణం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.

సావిత్రిబాయి పూలే ఆశయాలను సాధించాలి



కలెక్టరేట్ : బీసీ బహుజన సంక్షేమ సంఘం నాయకులు..

కలెక్టరేట్, నమస్తే తెలంగాణ : సావిత్రిబాయి పూలే జయంతిని బుధవారం సిద్దిపేటలో బీసీ బహుజన సంక్షేమ సంఘం నేతలు నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలు వేసి. నివాళులర్పించారు. సావిత్రిబాయి జీవితాన్ని మహిళలు ఆదర్శం గా తీసుకొని ఆమె ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీసీ బహుజన సంఘం రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీనారాయణ, చంద్రశేఖరచారి, జిల్లా అధ్యక్షుడు కట్కూరి రవీందర్, నేతలు సొప్పరి సుదర్శన్, భూమయ్య, లక్ష్మణ్, వాసు, యాదగిరి, చందు, నర్సయ్య, దేవేందర్, రాము, విష్ణు పాల్గొన్నారు.

ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ

సిద్దిపేట అర్బన్ : సావిత్రిబాయి జయంతి సందర్భంగా బీసీ ఉపాధ్యాయ సంఘం నేతలు ప్రభుత్వ దవాఖానలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గొడుగు శ్రీనివాస్, నేతలు రాజు, వెంకటయ్య, నర్సించారి ఉన్నారు.

మహిళా డిగ్రీ కళాశాలలో వ్యాస రచన పోటీలు..

సిద్దిపేట రూరల్ : సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ, మహిళా డిగ్రీ కళాశాలల్లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. సావిత్రిబాయి చేసిన సమాజ సేవను విద్యార్థులకు ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్‌రావు, అధ్యాపకులు వివరించారు. మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు ఉపన్యాస, పాటల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే, సిద్దిపేట మండలంలోని ఇర్కోడు ఆదర్శ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భం గా ప్రిన్సిపల్ నాగరాజు.. సావిత్రిబాయి సేవలను విద్యార్థులకు వివరించి, సమాజసేవ చేయడం అలవర్చుకోవాలని సూచించారు.


సిద్దిపేట అర్బన్ : రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న బీసీ సంఘం నేతలు


సిద్దిపేట రూరల్ : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

కలెక్టర్‌ను కలిసిన టీఎన్జీవోలు..

కలెక్టరేట్, నమస్తే తెలంగాణ : నూతన సంవత్సరం పురస్కరించుకొని టీఎన్జీవో నేతలు బుధవారం కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీఎన్జీవో తాలుకా అధ్యక్షుడు అశ్వాక్ అహ్మద్, నేతలు కృష్ణమూర్తి, జనార్దన్, నాగజ్యోతి, ప్రవీణ్, కనకయ్య ఉన్నారు.



డీపీవోతో ఈవోపీఆర్డీ సంఘం నాయకులు



చిన్నకోడూరు : జిల్లా పంచాయతీరాజ్ అధికారి సురేశ్‌బాబును ఈవోపీఆర్డీ సంఘం జిల్లా అధ్యక్షుడు సుదర్శన్, ప్రధాన కార్యదర్శి సీహెచ్ ఆనంద్‌మేరీ, ఉపాధ్యక్షుడు బి.శ్రీనివాస్, అశోక్‌రెడ్డి తదితరులు బుధవారం కలిసి నూతన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ట్రెజరర్ మేరీస్వర్ణకుమారి, సభ్యులు వేదవతి ఉన్నారు.

సమాజ భద్రతకే నిఘా

■ ప్రజల భాగస్వామ్యంతో 10 సీసీ కెమెరాల ఏర్పాటు ■ ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి


లక్ష్మీదేవిపల్లిలో సీసీ కెమెరాలను పరిశీలిస్తున్న ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి

సిద్దిపేట రూరల్ : గ్రామాల్లో ప్రజల భద్రత కోసమే నిఘా నేత్రాలు ఏర్పాటు చేస్తున్నామని ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని లక్ష్మీదేవిపల్లిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించి, మాట్లాడారు. నేను సైతం అనే కార్యక్రమం ద్వారా ప్రజల భాగస్వామ్యంతో 10 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నా రు. పోలీసు కమీషనర్ శివకుమార్ ఆదేశాలతో ప్రజాప్రతినిధులు, ప్రజల భాగస్వామ్యంతో అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. నేర రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కనువిప్పు కార్యక్రమం ద్వారా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ పెద్ది ఎల్లవ్వ, ఎంపీటీసీ దండు రాజు, నాయకుడు పెద్ది భిక్షపతి పాల్గొన్నారు.

గుండె నొప్పిని నిర్లక్ష్యం చెయొద్దు


నారాయణరావుపేటలో వైద్యశిబిరం

సిద్దిపేట రూరల్ : గుండె నొప్పి వచ్చినప్పుడు నిర్లక్ష్యం చేయకూడదని మ్యాక్స్ క్యూర్ దవాఖాన వైద్యుడు వంశీ సూచించారు. బుధవారం మండలంలోని నారాయణరావుపేటలో హైదరాబాద్ మ్యాక్స్‌క్యూర్ దవాఖాన, గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించి ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యుడు వంశీ మాట్లాడుతూ.. మసాలా ఫుడ్, బయట అమ్మే తినుబండారాలు, కొవ్వు పదార్థాలు ఎక్కువ తినకూడదని సూచించారు. వైద్యశిబిరంలో 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజమణి రంగాగౌడ్, ఎంపీటీసీ మునిగెల కిష్టయ్య, ఉప సర్పంచ్ కిషన్, టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మాస యాదగిరి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నేడు పాలమాకుల వేంకటేశ్వరాలయంలో
గోదా రంగనాథస్వామి కల్యాణం

నంగునూరు : మండలంలోని పాలమాకులలోని వేంకటేశ్వరాలయంలో గురువారం గోదా రంగనాథస్వామి కల్యాణం నిర్వహిస్తామని ఆలయ కమిటీ చైర్మన్ కస్తూరి కాశీనాథం తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. సిద్దిపేటలోని వికాస తరంగిణి సభ్యులచే గురువారం ఉదయం 11 గంటలకు గోదాదేవీ కల్యాణం జరిపిస్తామన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహిస్తామని పేర్కొన్నారు.

సావిత్రిబాయి పూలే సేవలు స్ఫూర్తిదాయకం


మర్కూక్: సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

దేశ ప్రథమ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 187 జయంతిని బుధవారం గజ్వేల్ నియోజకవర్గం లో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని ములుగు, జగదేవ్‌పూర్, కొండపాక, మర్కూక్, గజ్వేల్ మండలాల్లో అంబేద్కర్ సంఘం, దళిత సంఘాలు, యువజన సంఘాల ఆధ్వర్యం లో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె స్త్రీ విద్యాభివృద్ధి కోసం చేసిన కృషిని కొనియాడారు. స్వా తంత్ర్యానికి పూర్వమే స్త్రీ సాధికారత కోసం సావిత్రిబాయి పోరాడటం గొప్ప విషయమన్నారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

- గజ్వేల్‌బృందం


గజ్వేల్ రూరల్ : బయ్యారంలో..


జగదేవ్‌పూర్‌లో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు...


కొండపాకలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో


గజ్వేల్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో..

రైతు బాంధవుడు సీఎం కేసీఆర్


సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

జగదేవ్‌పూర్ : రాష్ట్రంలో వ్యవసాయరంగానికి సీఎం కేసీఆర్ పెద్ద పీట వేస్తున్నారని అందులో భాగంగానే సాగుకు అవసరమైన 24 గంటల ఉచిత కరెంటు అందించిన గొప్ప రైతు నాయకుడు సీఎం కేసీఆర్ అని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండా రంగారెడ్డి, జడ్పీటీసీ రామచంద్రం అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతన్నల కలలను నెరవేర్చే విధంగా 24గంటల ఉచిత కరెంట్‌ను సరఫరాను పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద టీఆర్ఎస్ నేతలు రైతులతో కలిసి సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం పటాకులు కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రేణుక, జగదేవ్‌పూర్ సర్పంచ్ కరుణాకర్, కొండపోచమ్మ మాజీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, మల్లేశం, నాయకులు రాజు, చంద్రం, కనకయ్య, మహేందర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జగదేవ్‌పూర్‌లో 'స్వచ్ఛ ఠాణా'


ఠాణా ఆవరణలో చెత్తను తొలగిస్తున్న ఎస్ఐ, పోలీసులు

జగదేవ్‌పూర్ : అనేక సమస్యలతో పోలీసు ఠాణాకు వచ్చిన ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే విధంగా ఠాణా పరిసరాలు ఉండాలనే ఉద్దేశంతో స్టేషన్‌లో స్వచ్ఛ ఠాణా కార్యక్రమం చేపట్టినట్లు ఎస్ఐ శ్రీశైలం యాదవ్ అన్నారు. బుధవారం ఏఎస్ఐ బాలమల్లయ్య పలువురు స్టేషన్ సిబ్బందితో కలిసి పోలీసు స్టేషన్ పరిధిలోని పరిసరాలలో ఉన్న చెత్తను తొలిగించి బ్లీచింగ్ పౌడర్ చల్లి దోమలు లేకుండా చేశారు. అనంతరం ఖాళీ ప్రదేశంలో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కోట్లాది రూపాయిలు ఖర్చు చేస్తున్నారని అవన్నీ ప్రజల ఆరోగ్యం కోసమే అన్నారు. గ్రామాల్లో ప్రజలు పరిసరాల పరిశుభ్రతను పాటించడంతో పాటు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ రామకృష్ణారెడ్డి, పోలీసు సిబ్బంది అశోక్, భాస్కర్, ఉపేందర్, శ్రీనివాస్, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలని సీఎం కేసీఆర్‌కు వినతి

గజ్వేల్, నమస్తే తెలంగాణ : గత కొన్ని సంవత్సరాలు నిరాక్షరాస్యత నిర్మూలన కోసం పనిచేసి 2001లో తొలిగింపుకు గురైన రాష్ట్ర అ.ని.త విద్య సూపర్‌వైజర్‌లు, బోధకులకు తగిన న్యాయం చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ముందు తమ విజ్ఞప్తిని ఉంచనున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం. నాగులు, కార్యదర్శి సురేశ్ తెలిపారు. ఈనెల 8న సీఎంకి తాము వినతి పత్రం అందజేయనున్నామని పేర్కొన్నారు. తాత్కలిక ఉద్యోగులకు ఎందరికో ఉపాధి కల్పించిన ముఖ్యమంత్రి తమపై కూడా సానుభూతి ప్రకటిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

దుద్దెడ, మేథినీపూర్‌లలో గ్రామసభ

కొండపాక : మండలంలోని దుద్దెడ, మేథినీపూర్ గ్రామాల్లో బుధవారం గ్రామసభలు నిర్వహించారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన గ్రామసభల్లో దుద్దెడ సర్పంచ్ పెద్దంకుల శ్రీనివాస్‌గౌడ్, మేథీనీపూర్ సర్పంచ్ వీరుపాక లావణ్య ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధిపై చర్చించారు. దుద్దెడలో మురుగుకాలువలు, సీసీ రోడ్లను నిర్మించాలని మరిన్ని నిధుల కోసం ఉన్నతాధికారులను విజ్ఞప్తి చేస్తామని సర్పంచ్ తెలిపారు. అలాగే గ్రామంలో ఉన్న పందుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. మేథీనీపూర్‌లో గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై చర్చించారు. ఉపాధి హామీ పనులకు సంబంధించిన చెల్లింపులపై చర్చ జరిపారు. ఎప్పటికప్పుడు ఉపాధి హామీ కూలీలకు డబ్బులు చెల్లించాలని సర్పంచ్ ఉపాధి హామీ సిబ్బందిని కోరారు. కార్యక్రమంలో వీఏవోలు రజనీకాంత్, మల్లేశం, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి హరీశ్‌రావుని కలిసిన జగదేవ్‌పూర్ నాయకులు


మంత్రి కి పుష్పగుచ్ఛం అందిస్తున్న సర్పంచ్

జగదేవ్‌పూర్ : రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖా మంత్రి తన్నీ రు హరీశ్‌రావును బుధవారం జగదేవ్‌పూర్ సర్పంచ్ కరుణాకర్ హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

రోడ్లను పరిశుభ్రంగా ఉంచాలి

గజ్వేల్‌టౌన్: గజ్వేల్ పట్టణంలోని టీస్టాల్స్, మిర్చి బండ్లు, బండ్ల వద్ద చెత్తను రోడ్లపై పడవేయకుండా డబ్బాలలో వేసుకొని స్వచ్ఛ గజ్వేల్‌కు సహకరించాలని నగరపంచాయతీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ అన్నారు. బుధవారం ఉదయం నగరపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వచ్ఛ భారత్‌లో భాగంగా స్వచ్ఛ గజ్వేల్‌గా మార్చేందుకు అందరి సహకారం అవసరమని ప్రతి రోజూ రోడ్ల వెంబడి చెత్త సేకరణకు ట్రాక్టర్‌లను పంపిస్తున్నామని రోడ్లపై చెత్తను వేయకుండా సిబ్బందికి అందజేయాలన్నారు. అపరిశుభ్ర వాతావరణం కనిపించే బండ్ల వద్ద జరిమానాలు కూడా విధిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కమిషనర్ కృష్ణారెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మయ్యలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై పిడిచెడ్ గ్రామసభ తీర్మానం

గజ్వేల్‌రూరల్ : మండలంలోని పిడిచెడ్ గ్రామంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ నాగిరెడ్డి అధ్యక్షత నిర్వహించిన ఈ సమావేశంలో సర్పంచ్, వార్డుసభ్యులు, గ్రామస్తులు కలిసి అభివృద్ధి పనులు నిర్వహించాలని తీర్మానం చేశారు. ఈ మేరకు గ్రామంలో ఎస్సీ, బీసీ కమ్యునిటీ హాళ్లు, మురికి కాల్వల నిర్మాణం చేపట్టాలని గ్రామసభలో తీర్మానం చేశారు. కాగా, సర్పంచ్ నాగిరెడ్డి సభనుద్దేశించి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గ్రామానికి అత్యధికంగా నిధులు కేటాయించి అన్ని విధాలుగా అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన టీఆర్ఎస్ నాయకులు


గజ్వేల్‌టౌన్: శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

గజ్వేల్‌టౌన్: రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను నియమితులైన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో గజ్వేల్ మండల టీఆర్ఎస్ నాయకులు కలిసి పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు తినిపించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్వీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి పండరి రవీందర్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు, రంగారెడ్డి, టీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు మర్కూక్ కరుణాకర్‌రెడ్డి, టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పాలరమేశ్‌గౌడ్, టీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ పాండుగౌడ్, మండల కోఆప్షన్ సభ్యుడు అహ్మద్, నిజాం, ప్రభాకర్ ఉన్నారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఏర్పాటుపై తెలంగాణ ఎమ్మార్పీఎస్ హర్షం

గజ్వేల్‌రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ ఎస్సీ, ఎస్టీ కమిషన్ వేసినందుకు తెలంగాణ ఎమ్మార్పీఎస్ తరుపున ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పొన్నాల కుమార్ మాదిగ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా, ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు సుంకపాక దేవయ్య మాదిగను కమిషన్ మెంబర్‌గా నియమించడం పై హర్షం వ్యక్తం చేశారు. సమావేశంలో ఏలేశ్వరం మహేశ్, వెన్నెల స్వామి, వట్టిపల్లి సత్యం, గిరిపల్లి శ్రీనివాస్, మంగని శ్రీనివాస్,తదితరులున్నారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన మండల నాయకులు..

జగదేవ్‌పూర్ : ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నూతనంగా ని యామకం అయిన విద్యార్థి నేత ఉధ్యమ నాయకుడు ఎర్రోళ్ళ శ్రీనివాస్‌ను బుధవారం టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుం డా రంగారెడ్డి టీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు సంతోష్‌రెడ్డి పలువురు టీఆర్ఎస్ నేతలతో హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉధ్యమంలో పని చేసిన నాయకులకు సీఎం కేసీఆర్ సముచిత స్థానం కల్పించడంపై నాయకులు, కార్యకర్తలు సంతోషంగా ఉన్నట్లు తెలిపారు.


జగదేవ్‌పూర్ : శ్రీనివాస్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న రంగారెడ్డి

ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసిన రాష్ట్ర పరిశీలకులు


విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న ముకుందం

గజ్వేల్‌టౌన్ : మండల పరిధిలోని సింగాటం, పిడిచెడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేజీబీవీ ఎస్సీఈఆర్టీ అధికారి ముకుందం బృందం పాఠశాలల్లో అమలవుతున్న త్రిఆర్సీ, సీఈటీలను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో 60 రోజుల కార్యక్రమంలో భాగంగా అమలు చేస్తున్న త్రిఆర్సీ విధానాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు త్రిఆర్సీ అమలుపై పలు సూచనలు చేశారు. త్రిఆర్సీని కచ్చితంగా అమలు చేస్తే విద్యార్థుల్లో నైపుణ్యం పెంపొందుతుందన్నారు. కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఉదయభాస్కర్, శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యాయుడు హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

భూ రికార్డుల ప్రక్షాళన పూర్తి

- జిల్లాలో 8,23,181 ఎకరాల 38 గుంటల భూమి క్లియర్
- వివిధ కారణాలతో పెండింగ్‌లో 60,082 ఎకరాలు
- సంక్రాంతి తరువాత కొత్త పాసుపుస్తకాలు



సిద్దిపేట ప్రతినిధి, నమస్తే తెలంగాణ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూరికార్డుల ప్రక్షాళన జిల్లాలో పూర్తయింది. సెప్టెంబర్ 15 నుంచి డిసెంబర్ 31 వరకు జిల్లాలో అన్ని రెవెన్యూ గ్రామాల్లో అధికారులు బృందాలుగా వెళ్లి భూ రికార్డుల ప్రక్షాళన చేపట్టారు. సరాసరిగా ఒక్కో గ్రామంలో వారం రోజుల నుంచి పది రోజులు ఉండి రైతుల సమక్షంలోనే రికార్డుల ప్రక్షాళన పూర్తి చేశారు. జిల్లా వ్యాప్తంగా మ్యాన్‌వల్ పహాణీలు రాయడంతో పాటు రైతుల యొక్క పాస్‌పోర్టు సైజు ఫొటోలు, ఆధార్ నెంబర్లు తదితర వాటిని సేకరించే పనిలో రెవెన్యూ యంత్రాంగం ఉంది. సంక్రాంతి పండుగ తరువాత రైతాంగానికి పాసుపుస్తకాలను ప్రభుత్వం అందజేయనున్న నైనంపై 'నమస్తే తెలంగాణ ప్రతినిధి' అందిస్తున్న ప్రత్యేక కథనం...

జిల్లాలో 22 మండలాల్లో 383 రెవెన్యూ గ్రామాల్లో భూ రికార్డుల ప్రక్షాళనను జిల్లా రెవెన్యూ యంత్రాంగం పూర్తి చేసింది. జిల్లా వ్యాప్తంగా 8,99,700 ఎకరాల 9 గుంటల భూవిస్తీర్ణం ఉంది. రికార్డుల ప్రక్షాళనలో భాగంగా 8,83,264 ఎకరాల 21 గుంటల భూ రికార్డుల ప్రక్షాళన చేపట్టి 8,23,181 ఎకరాల 38 గుంటల భూమిని క్లియర్ చేశారు. ఇంకా కోర్టు కేసుల కారణాలు, ఇతర కారణాలతో 60,082 ఎకరాల 22 గుంటల భూమిని క్లియర్ చేయకుండా వదిలిపెట్టారు. ఎన్నో సంవత్సరాలు పెండింగ్‌లో ఉన్నటువంటి భూసమస్యలు పరిష్కారం కావడంతో రైతాంగం హర్షం వ్యక్తం చేస్తుంది. సెప్టెంబర్ 15 నుంచి డిసెంబర్ 31 వరకు అన్ని గ్రామాల్లో తిరిగి రైతుల సమక్షంలోనే భూరికార్డుల ప్రక్షాళనను అధికారులు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా 63 బృందాలను కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి ఏర్పాటు చేసి పకడ్బందీగా ప్రక్షాళన పూర్తి చేయించారు. రైతుల సమ్మతితోనే ఆయా గ్రామాల్లో సరి చేసిన రికార్డులను నోటీసు బోర్డులపై ఉంచారు. వాటిపై వచ్చిన అభ్యంతరాలను పరిగణలోకి తీసుకొని గ్రామస్తుల సమక్షంలోనే రికార్డులను సరిచేయడంతో జిల్లాలో రెవెన్యూ సమస్యలు పూర్తిగా తొలగిపోయాయి. జిల్లా వ్యాప్తంగా కోర్టు కేసులు, రెవెన్యూ కోర్టు కేసులు, అటవీ ల్యాండ్ బౌండరీ కేసులు, పీవోటీ ల్యాండ్స్, అన్నదమ్ముళ్ల మధ్య గొడవతో ఆగిన ల్యాండ్ వివరాలు మాత్రమే పెండింగ్‌లో ఉంచారు. మిగతా అన్నింటినీ పూర్తి చేశారు. పెండింగ్‌లో ఉన్న భూముల వివరాలు ఇలా.. కోర్టు కేసులు 5,627 ఎకరాల 3 గుంటలు, రెవెన్యూ కోర్టు కేసులు 1,309 ఎకరాల 2 గుం టలు, ఫారెస్టు రెవెన్యూ బౌండరీ డిస్ట్రిబ్యూట్ 1,333 ఎకరాల 23 గుంటలు, పీవోటీ 14,759 ఎకరాల 10 గుంటలు, సాదాబైనామాలు 4,831 ఎకరాల 15 గుంటలు వివిధ కారణాలతో మిగతా ఎకరాల భూమి పెండింగ్‌లో ఉంది.



భూరికార్డుల ప్రక్షాళన కార్యక్రమంలో రైతులు (ఫైల్)



రికార్డుల ప్రక్షాళనలో అధికారులు (ఫైల్)

మ్యాన్‌వల్, 1బీ రాసే పనిలో రెవెన్యూ యంత్రాంగం

భూరికార్డుల ప్రక్షాళన పూర్తి కావడంతో ఆయా రెవెన్యూ గ్రామాల పరిధిలో అధికారులు భూ వివరాలను మ్యాన్‌వల్, 1బీ రాసే పనిలో నిమగ్నమయ్యారు. ఆయా గ్రామాల రైతుల యొక్క పాస్‌పోర్టు సైజు ఫొటోలు 3, ఆధార్ కార్డు జిరాక్స్ తదితర వాటిని సేకరించి అధికారులు రాస్తున్న మ్యాన్‌వల్, 1బీకి జత చేస్తున్నారు. వీటన్నింటినీ ఆన్‌లైన్‌లో పొందుపరుస్తారు. కాగా ప్రభుత్వం సంక్రాంతి తరువాత రైతులందరికీ నూతన పాస్‌పుస్తకాలను అందజేయనుంది.

సాగు చేసే రైతులకు ఎకరానికి రూ.8 వేల పెట్టుబడి

సీఎం కేసీఆర్ రైతులకు వ్యవసాయ పెట్టుబడుల కింద ఈ ఏడాది నుంచి ఖరీఫ్, యాసంగిలకు రెండు పంటలకు గానూ, ఎకరానికి రూ.8 వేలను అందజేయనున్నారు. గత సమైక్య పాలనలో భూరికార్డులు అస్తవ్యస్తంగా ఉండడంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టి భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమాన్ని పూర్తి చేయించింది. ప్రస్తుతం చేపట్టిన రికార్డుల లెక్కల ప్రకారం సాగులో ఉన్న రైతులకు ఎకరానికి రెండు పంటలకు రూ.8 వేలను రైతులకు అందజేసే బృహత్తర పథకానికి వచ్చే ఖరీఫ్, యాసంగి పంటల నుంచి శ్రీకారం చుట్టనుంది. ఇప్పటికే రైతాంగానికి ప్రభుత్వం 24 గంటల ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నది.

భూ రికార్డుల ప్రక్షాళన పూర్తయింది



ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూరికార్డుల ప్రక్షాళన జిల్లాలో పూర్తి చేశాం. రెవెన్యూ యంత్రాంగం గ్రామాల్లో రైతుల సమక్షంలోనే రికార్డుల ప్రక్షాళన చేసి వారి సమ్మతితోనే గ్రామాల్లో నోటీసు బోర్డులపై ఉంచడం జరిగింది. 8,23,181 ఎకరాల భూ విస్తీర్ణాన్ని క్లియర్ చేయడం జరిగింది. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా త్వరలోనే రైతులకు కొత్త పాస్ పుస్తకాలను అందజేయనున్నాం.

- పద్మాకర్ (జాయింట్ కలెక్టర్)

మిషన్‌కాకతీయ 4లో..

1600 చెరువులు

- రూ. 985కోట్లతో అభివృద్ధి పనులు
- జిల్లాలో రూ. 469 కోట్లతో 1,869 చెరువులు పూర్తి
- 4ఫేజ్‌లో 250చెరువుల పనులకు ప్రతిపాదనలు సిద్ధం
- ఇరిగేషన్ శాఖ ఉమ్మడి జిల్లా ఎస్‌ఈ పద్మారావు

గజ్వేల్‌రూరల్: మిషన్ కాకతీయ 3ఫేజ్‌లలో 4,674చెరువులు, కుంటలను రూ.985కోట్ల వ్యయంతో అభివృద్ధి చేస్తున్నట్లు ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్‌ఈ పద్మారావు అన్నారు. గజ్వేల్ ఇరిగేషన్ కార్యాలయంలో బుధవారం భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో ప్రజాప్రతినిధుల ద్వారా ఆయా గ్రామాల్లో చెరవుల, కుంటల అభివృద్ధికి చేపట్టాల్సిన పనుల వివరాలను తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాలో మొదటి ఫేజ్ మిషన్ కాకతీయలో 1,700ల చెరువులు, కుంటలను రూ.365కోట్లతో అన్ని చెరువుల పనులను పూర్తి చేశామన్నారు. 2వ ఫేజ్‌లో 1,694చెరువుల పనులను రూ.435కోట్లతో నిర్వహిస్తుండగా వాటిలో 75శాతం చెరువులు పూర్తిస్థాయిలో పనులు జరిగాయని, మిగతా 25శాతం చెరువులు మార్చికల్లా పూర్తి చేస్తామన్నారు. అలాగే 3ఫేజ్‌లో 1,280చెరువుల పనులను రూ.185కోట్లతో చేపట్టగా 50శాతం పూర్తయ్యాయని, మిగిలిన 50శాతం చెరువుల పనులను కూడా మార్చికల్లా పూర్తి చేస్తామన్నారు. 4వఫేజ్ మిషన్ కాకతీయకు ఉమ్మడి జిల్లాలో మరో 1,600ల చెరువులను అభివృద్ధి చేయడానికి ఎంపిక చేయడంతో పాటు వాటిలో 373 కోట్ల పనులకు టెండరు ప్రక్రియ జరుగుతుందని, మిగతా పనులకు కూడా జనవరి నెలాఖరులోగా టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని ఎస్‌ఈ పద్మారావు అన్నారు.

సిద్దిపేట జిల్లాలో రూ. 469 కోట్లతో 1,869 చెరువులు పూర్తి

మిషన్ కాకతీయ పథకంలో 1,2,3ఫేజ్‌లలో సిద్దిపేట జిల్లాలో రూ. 469 కోట్లతో 1,869 చెరువులు, కుంటల పనులను పూర్తి చేశామని ఎస్‌ఈ తెలిపారు. జిల్లాలో చెరువుల, కుంటల పనులను ఇరిగేషన్ శాఖ వేగంగా పూర్తి చేస్తున్నదన్నారు. కాగా మిషన్ కాకతీయ 4వ ఫేజ్‌లో కూడా 250చెరువుల పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వీటితో పాటు గతంలో అసంపూర్తిగా ఉన్న చెరువుల పనులకు కూడా నిధులు కేటాయించి పనుల పూర్తికి మంత్రి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

4ఫేజ్‌తో గజ్వేల్ నియోజకవర్గంలో మొత్తం చెరువులను పూర్తి చేస్తాం..

సీఎం కేసీఆర్ నియోజకవర్గమైన గజ్వేల్‌లో 4వ ఫేజ్ మిషన్ కాకతీయతో అన్ని చెరువుల అభివృద్ధి పనులు పూర్తవుతాయని ఇరిగేషన్ ఎస్‌ఈ పద్మారావు అన్నారు. సీఎం కేసీఆర్ ఈ మేరకు ప్రత్యేక ఆదేశాలు ఇచ్చినట్లు ఆయన విలేకరులతో వెల్లడించారు. నియోజకవర్గంలో మొత్తం 725 చెరువులు, కుంటలు ఉండగా 3ఫేజ్‌లలో 660 చెరువుల పనులు పూర్తి చేశామని, 4ఫేజ్‌లో ప్రస్తుతం రూ.12కోట్లతో 45చెరువుల అభివృద్ధికి ప్రతిపాదనలు పూర్తి కాగా, మరో 20 చెరువుల అభివృద్ధికి త్వరలో ప్రతిపాదనలు పూర్తి చేయాలని ఇంజినీర్లకు ఆదేశాలిచ్చామన్నారు. కొన్ని చెరువుల శిఖం భూముల్లో పట్టా భూములున్నందున పనుల చేపట్టే సందర్భంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, వీటన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి చట్ట సవరణలు చేసేవిధంగా చర్చిస్తామన్నారు. గజ్వేల్ పాండవుల చెరువును మినీ ట్యాంక్‌బండ్ చేయడానికి ఇప్పటికే రూ.6కోట్లకు పైగా ఖర్చు చేశామని, మరో రూ.1.80కోట్లతో అదనపు హంగులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే ఫీడర్ చానల్ పనులు కూడా పూర్తి చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఈఈ శ్రీనివాస్, డీఈఈ పవన్‌కుమార్, ఏఈ గురుప్రసాద్, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



గజ్వేల్‌రూరల్: చెరువుల అభివృద్ధిపై ప్రజాప్రతినిధులతో చర్చిస్తున్న ఇరిగేషన్ ఎస్‌ఈ పద్మారావు

గజ్వేల్‌లో 4వ ఫేజ్ కింద 45 చెరువులు

గజ్వేల్, నమస్తే తెలంగాణ: గజ్వేల్‌లో మిషన్‌కాకతీయపై ఎస్‌ఈ పద్మారావు సమీక్ష అనంతరం ఆయన మాట్లాడారు. గజ్వేల్ నియోజకవర్గంలో 4వ ఫేజ్ కింద 45పనులకు రూ. 12కోట్ల వ్యయంతో ఎస్టిమేట్‌లు పంపడం జరిగిందన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో మిషన్‌కాకతీయ పనుల్లో మరిన్ని అవసరాల కోసం మండలాల వారీగా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బుధవారం గజ్వేల్, జగదేవ్‌పూర్ మండలాల ప్రతినిధులు, రైతులు, స్థానికులతో సమావేశాలు వేర్వేరుగా నిర్వహించామని గురు, శుక్రవారాల్లో కూడా మిగతా నాలుగు మండలాల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి ఆయా గ్రామాల చెరువులకు, కుంటలకు అదనంగా కావాల్సిన అభివృద్ధి పనుల విజ్ఞప్తులను తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇందుకు అవసరమైన నిధులను, పనుల వివరాలను పరిశీలించి మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా మట్టి తీయడం, ఫీడర్‌చానళ్ల తవ్వకం, బతుకమ్మ మెట్లు అవసరం, కట్టల ఎత్తు పెంచడం తదితర పనుల గురించి అదనపు నిధులు మంజూరు చేయాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఇంకా ఈ సమావేశంలో గజ్వేల్ ఈఈ శ్రీనివాస్‌రావు, డిప్యూటీ ఈఈ పవన్‌లు పాల్గొన్నారు.



చలిలో స్కూటీపై వెళ్తూ..

కమ్ముకున్న మంచు దుప్పటి



దట్టమైన పొగమంచులో వాకింగ్

కలెక్టరేట్, నమస్తే తెలంగాణ : ''మంచుకురిసే వేళలో.. మల్లె విరిసే ఎందుకో.. ''అని సినీ కవి అన్నట్టు బుధవారం సిద్దిపేటను మంచుదుప్పటి కమ్ముకుంది. ఉదయం 9 గంటల వరకు పట్టణంలో ఎటువైపు చూసినా పొగ మంచుతో నిండిపోయింది. దట్టమైన మంచు కమ్ముకోవడంతో వాహనదారులు కొంత ఇబ్బంది పడ్డారు. స్కూల్‌కు వెళ్లే పిల్లలు, మహిళలు, వివిధ పనుల కోసం వెళ్లే వారు మంచుతో కాస్త ఇబ్బంది పడ్డారు. మరికొంత మంది కమ్ముకున్న మంచును ఎంజాయ్ చేస్తూ కనబడ్డారు. ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు 15 డిగ్రీల కన్నా తక్కువగా నమోదు కావడంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు.



పొగమంచులో సైకిల్‌పై..





కమ్ముకున్న మంచులో రోడ్డుపై...




పొగమంచు కప్పేసిన కొమురవెల్లి ఆలయం



స్కూల్‌కు వెళ్తూ..



సిద్దిపేటలో కమ్ముకున్న మంచు



దవాఖాన వద్ద డీ-విటమిన్ కోసం చిన్నారులను ఎండలో ఎత్తుకొని కూర్చున్న మహిళలు



సీఎంను కలిసిన నరేంద్రనాథ్

రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావును ప్రగతిభవన్‌లో మంగళవారం టీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి చాగండ్ల నరేంద్రనాథ్ కలిశారు. ఈ సందర్భంగా పుష్ప గుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

–గజ్వేల్ టౌన్

నాచగిరిలో ముగిసిన అధ్యాయనోత్సవాలు

వర్గల్ : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం నాచగిరిదేవాలయంలో కలశపూజతో బుధవారం అధ్యాయనోత్సవాలు ముగిశాయి. ప్రతీ సంవత్సరం ధనుర్మాసంలో శ్రీ వైష్ణవమూర్తికి నిర్వహించే అధ్యాయనోత్సవాలను ఆగమన శాస్త్రం ప్రకారం వేద పండితులు కృష్ణామాచార్యులు ,జగన్నాధాచార్యులు, జ్యోషి చంద్రకాంతశర్మ, నాగరాజుశర్మల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదు కలశాలలో సుగంధ ద్రవ్యాలను పోసి ఆ తర్వాత స్వామి వారి సేవకులైన ఆళ్వారులకు (స్నపన తిరువంజ్జనం)పంచామృతాభిషేకం చేశారు. కాగా ఈ నెల 13 న స్థానిక ఈరబాయమ్మ తోటలో గోదాదేవి, రంగనాయక ల కల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో సుధాకర్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టాల యాదగిరి తెలిపారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ డైరెక్టర్లు రాములు గౌడ్, చంద్రారెడ్డి, శ్రీధర్,పడిగె రాజు, యాదగిరి, కొడిప్యాక వెంకటేశంతో పాటు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



ఆళ్వారులకు అభిషేకం చేస్తున్న దృశ్యం



మంత్రి హరీశ్‌రావును కలిసిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్

కలెక్టరేట్, నమస్తే తెలంగాణ : ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియామకమైన ఎర్రోళ్ల శ్రీనివాస్ మంగళవారం రాత్రి హైదరాబాద్‌లో రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావును కలిశారు. తన నియామకానికి సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమ నేతగా, పొలిట్‌బ్యూరో సభ్యునిగా అంకితభావంతో పార్టీ బలోపేతానికి కృషి చేసినందున ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ పదవి దక్కిందన్నారు. పార్టీకి సేవలందించిన వారిని పార్టీ ఎప్పుడూ గుర్తుంచుకుంటుందన్నారు.



టీఆర్ఎస్‌లో 70 మంది చేరిక..

బెజ్జంకి : మండలంలోని గూడెం గ్రామానికి చెందిన 70 మంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో పాతకొత్త అనే భావం లేకుండా ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తన్నీరు శరత్‌రావు, ఎంపీపీ ఒగ్గు దామోదర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ద్యావ శ్రీనివాస్‌రెడ్డి, టీఎర్ఎస్ మండలాధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు హన్మాండ్ల లక్ష్మారెడ్డి, స్థానిక నాయకుడు శ్రీనివాస్‌గుప్తా పాల్గొనగా.. పార్టీలో రెడ్డి సంక్షేమ సంఘ నాయకుడు నారెడ్డి రాజిరెడ్డి, లక్ష్మణ్, గురువారెడ్డి, రవి, మల్లయ్య, అరె సంఘ నాయకుడు బుచ్చయ్య, బాలమల్లు, లక్ష్మారెడ్డి, గోపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

జాతర టెండర్లతో రూ. 4.10 లక్షల ఆదాయం

దుబ్బాక,నమస్తే తెలంగాణ : దుబ్బాక మండలం కూడవెల్లి రామలింగేశ్వార దేవాలయంలో ఈ నెల 11 నుంచి 20 వరకు జరుగనున్న జాతరకు సంబంధించి టెండర్లు నిర్వహించారు. బుధవారం దేవాలయ ఈవో కె.శ్రీనివాసశర్మ, ఆలయకమిటీ చైర్మన్ శంకర్‌గౌడ్‌ల సమక్షంలో వివిధ దుకాణాలకు టెండర్లు నిర్వహించగా.. రూ.4,10,900 ఆదాయం వచ్చింది. టెండర్ల వివరాలను ప్రకటించిన ఈవో, చైర్మన్‌లు.. కొబ్బరికాయల అమ్మకానికి రూ.1.70 లక్షలు, పులిహోర, లడ్డు ప్రసాదానికి రూ.2.10 లక్షలు, సైకిల్, మోటారుసైకిల్ పార్కింగ్‌కు రూ. 12వేలు, ప్యాలాలు, పుట్నాలకు రూ.9.9వేలు, నూనె గురుగులకు రూ.9వేలు చొప్పున టెండర్లు దక్కించుకున్నారని పేర్కొన్నారు. గత యేడాదితో పోల్చితే రూ.31,400లు ఆదాయం అధికంగా వచ్చిందని తెలిపారు. అనంతరం హుండీని లెక్కించగా 22,495 వచ్చాయి. ఈ కార్యక్రమంలో రేకులకుంట దేవాలయ ఈవో వై.శ్రీనివాస్ రెడ్డి, ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ వి.శివరాజ్, భూంపల్లి ఏఎస్ఐ రంజాన్, దేవాలయ అర్చకులు శ్రీనివాసశర్మ, ఆలయ పాలకవర్గం, సర్పంచ్‌లు జీడిపల్లి రవి, కైలాస్, రాజయ్య, నాగరాణీమల్లేశం, ఎంపీటీసీలు లక్ష్మీస్వామిగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, తదితరులున్నారు.



జాతర టెండర్లు నిర్వహిస్తున్న అధికారులు, పాలకవర్గం సభ్యులు

'పది'లో వంద శాతం ఫలితాలు సాధించాలి

■ జిల్లా విద్యాశాఖాధికారి విజయలక్ష్మి ■ లింగారెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో ఆకస్మిక తనిఖీ


లింగారెడ్డిపల్లి పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో

సిద్దిపేట అర్బన్ : విద్యార్థులు పదో తరగతి వంద శాతం ఫలితాలు సాధించి ఆదర్శంగా నిలువాలని జిల్లా విద్యాశాఖాధికారి విజయలక్ష్మి అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం లింగారెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆమె బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడారు. విద్యా పరంగా పలు పశ్నలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పదో తరగతిలో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలన్నారు. ఉపాధ్యాయులు విద్యా ఫలితాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని డీఈవో సూచించారు. విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. పాఠశాలలో ప్రత్యేక తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

గ్రంథాలయాల అభివృద్ధికి కృషి

■ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి


ములుగులోని గ్రంథాలయాన్ని పరిశీలిస్తున్న లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు

గజ్వేల్, నమస్తే తెలంగాణ : మండల కేంద్రం ములుగులోని గ్రంథాలయాన్ని బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తాన్నారు. రానున్న రోజుల్లో గ్రంథాలయాల్లో మంచి సౌకర్యాలు కల్పించి విద్యావేత్తలకు అందుబాటులోకి ఉంచే ధోరణిలో సీఎం కేసీఆర్ ఉన్నారని పేర్కొన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత రాష్ట్రం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందడానికి సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుల నిరంతరం కృషి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రామచంద్రం, స్థానిక నేత గుండ రంగారెడ్డి, సర్పంచ్ కైలాసం, ఎంపీటీసీ కిష్టయ్య పాల్గొన్నారు.

ఎర్రోళ్ల శ్రీనివాస్ నియామకంపై హర్షాతిరేకాలు


కలెక్టరేట్ : స్వీట్లు తినిపించుకుంటున్న మున్సిపల్ చైర్మన్, టీఆర్‌ఎస్ నేతలు

కలెక్టరేట్, నమస్తే తెలంగాణ : టీఆర్‌ఎస్ ఆవిర్భావం నుంచి చురుకైన కార్యకర్తగా, విద్యార్థి ఉద్యమ నేతగా, టీఆర్‌ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడిగా, పొలిట్‌బ్యూరో సభ్యుడిగా అంచెలంచెలుగా ఎదిగి పార్టీ బలోపేతానికి కృషి చేసిన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను ఎస్సీ, ఎస్టీ చైర్మన్‌గా నియమించడం పట్ల దళిత సంఘాల నాయకులు, ఎమ్మార్పీఎస్ టీఎస్ అధికార ప్రతినిధి గుర్రాల శ్రీనివాస్, బహుజన పరివర్తన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కేఆర్ బీమసేన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు సూచన మేరకు శ్రీనివాస్‌కు ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ గా నియామకం అయ్యారన్నారు. దళిత బహుజనుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు పొన్నాల యాదగిరి, బాలకిషన్ పాల్గొన్నారు.

ఎర్రోళ్ల నియామకంపై టీఆర్‌ఎస్వీ హర్షం

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా విద్యార్థి నేత, సిద్దిపేట ప్రాంత నాయకుడు ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను నియమించడంపై టీఆర్‌ఎస్వీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంత్రి హరీశ్‌రావు నివాసంలో టీఆర్‌ఎస్వీ జిల్లా సమన్వయకర్త మెరుగు మహేశ్ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజనర్సు మాట్లాడుతూ సిద్దిపేటకు చెందిన ఉద్యమనేత పార్టీ కోసం కష్టపడిన ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు పార్టీ తగిన గుర్తింపు వచ్చిందన్నారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్వీ నేతలు పెర్క బాబు, గజ్వేల్ బాలు, పర్శరాములు, రామ్మోహన్, రమాకాంత్, సతీష్ ఉన్నారు.

ఎర్రోళ్లను కలిసిన చిన్నకోడూరు నాయకులు...

చిన్నకోడూరు : ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను ఆత్మ కమిటీ డివిజన్ చైర్మన్ ముక్కిస సత్యనారాయణరెడ్డి, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ములకల కనకరాజు తదితరులు హైదరాబాద్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గంగాపూర్‌కు చెందిన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియమించినందుకు సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆంజనేయులు, టీఆర్‌ఎస్ నేతలు కొండం రవీందర్‌రెడ్డి, మహేం దర్, లక్ష్మీనారాయణ, నాయుడు, మల్లారెడ్డి ఉన్నారు.


చిన్నకోడూరు : ఎర్రోళ్లకు శుభాకాంక్షలు తెలుపుతున్న నేతలు

బక్రిచెప్యాల పాఠశాలలో మాక్ పోలింగ్


బక్రిచెప్యాల పాఠశాలలో విద్యార్థులతో మాక్ పోలింగ్

సిద్దిపేట అర్బన్ : మండలపరిధిలోని బక్రిచెప్యాల ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు నమూనా ఎన్నికలు నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో భాగంగా విద్యార్థులకు ఎన్నికల ఆవశ్యకత, విధానం, ఓటు హక్కు ప్రాధాన్యతలను గుర్తించే విధంగా నమూనా ఎన్నికలు నిర్వహించారు. ఉపాధ్యాయులు డి.మంజుల, కె.సురేష్‌ల సమక్షంలో నమూనా ఎన్నికల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వారికి జరిమానా..

సిద్దిపేట టౌన్ : డిసెంబర్ 31 రాత్రి డ్రంక్ డ్రైవ్‌లో పోలీసులకు పట్టుబడ్డ 47 మంది వాహనదారులకు సిద్దిపేట ఏడీఎం కోర్టు బుధవారం రూ.47 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించింది. పోలీసుల కథనం ప్రకారం.. డిసెంబర్ 31 రాత్రి 10 గంటల నుంచి తెల్లవారుజాము 5 గంటల వరకు సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాక ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టింది. ఈ క్రమంలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 47 మంది పట్టుబడ్డారు. వీరిని ఏడీఎం కోర్టు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి సంపత్ ఎదుట హాజరుపరిచారు. పట్టుబడిన ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున మొత్తం రూ.47 వేల జరిమానా న్యాయమూర్తి విధించారు.

మెట్‌పల్లిలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

చిన్నకోడూరు : పలు గ్రామాల్లో ఉచిత పశు వైద్యశిబిరాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో మండలంలో మెట్‌పల్లిలో బుధవారం ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించి పశువులకు మందు లు, టీకాలు వేశారు. ఈ సందర్భంగా పశువైద్యు డు పర్శరామ్ మాట్లాడుతూ.. పశువులకు గాలికుంటు వ్యాధులు సోకకుండా ఉచిత వైద్య శిబిరా లు నిర్వహిస్తూ.. టీకాలు, మందులు వేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కొత్త బా లవ్వ, నాయకులు శంకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

SVC ప్రతిమా - కరీంనగర్
SVC దేవి - జనగాం
SVC రామకృష్ణ - షాద్‌నగర్
SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా

రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీ శ్రీనివాస - ములుగు ఘన్‌పూర్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
తిరుమల- ములుగు
బాలాజీ- చేర్యాల్
వెంకటేశ్వర- ఏటూరునాగారం
సూర్యా కళామందిర్- నెక్కొండ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
శ్రీలక్ష్మి - డోర్నకల్
సన్‌సినిమా- కమలాపురం
(ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా

వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివమ్ - సారపాక

కరీంనగర్ జిల్లా

తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఏసి - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ
మహేశ్వరి- రాయికల్
సారధి పిక్చర్‌ప్యాలేస్- కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్

నిజామాబాద్ జిల్లా

విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ - నందిపేట్
సుదర్శన్ - భీంగల్
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్ జిల్లా

తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
హైటెక్ - ఆత్మకూరు
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
లక్ష్మి - కోస్గి
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా

వెంకటేశ్వర- మిర్యాలగూడ
2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
వెంకటేశ్వర - పెబ్బేరు
తారసినిమా - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - పెబ్బేరు
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచర్ల
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
సుజన - చిట్యాల
లక్ష్మి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి

ఆదిలాబాద్ జిల్లా

మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి - ఖానాపూర్
తిరుమల-సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ
కమల- భైంసా

మెదక్ జిల్లా

సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
వెంకటేశ్వర - జోగిపేట్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
సువర్ణ - నారాయణఖేడ్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి

రంగారెడ్డి జిల్లా

సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా

పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివ - కొప్పల్
సవిత- దేసాయి క్యాంప్
అపర్ణ- మాన్వి
ఆనంద్- దేవదుర్గ్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.00, 12.45, 3.30, 4.45, 8.30, 11.00
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.00, 1.40, 4.15, 7.20, 10.40
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 9.30, 12.15, 4.30, 7.30, 10.30
PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.00, 1.05, 4.10, 7.15, 10.20
PVR పివిఆర్ -పంజాగుట్ట 10.05, 1.25, 4.20, 7.55, 10.50

PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 11.05, 1.10, 4.50, 7.55, 10.30, 11.00
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 11.30, 1.30, 7.45, 10.45PM
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 7.30, 10.30PM
Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి 10.30, 1.20, 4.20, 7.20, 10.10
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 1.50, 7.50, 10.40 PM

MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 11.00, 1.45,4.45, 7.45, 10.45PM
ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.30, 7.20, 10.20PM
Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.50, 4.30, 7.15, 10.45
Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి 9.45, 1.10, 3.55, 7.55, 10.15
ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.00, 6.00PM

Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్ 11.20, 1.20, 4.10, 7.50, 10.00
Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00, 6.00, 9.15PM
ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ- మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30 PM
ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.30, 1.40, 4.20, 7.30, 10.20PM
MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30, 4.30, 7.30, 11.00PM

ASIAN RADHIKA రాధిక- కాప్రా 10.45, 1.40, 7.35, 10.15PM
ASIAN M CUBE - అత్తాపూర్ 10.45, 1.40, 4.20, 7.35, 10.10PM
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 6.00, 9.15 PM
ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 2.15PM, 9.15 PM
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00

గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15
లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00

పద్మావతి - కాచిగూడ 11.15, 2.15, 6.15, 9.15
సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15
గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00
సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 2.15, 9.00PM
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00
SV సినీపార్క్- పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00
గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శివరంజని - ఇస్నాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

రేపటి నుండి

సూపర్- బాలాపూర్
కళ్యాణి మూవీ మ్యాక్స్ - బోయిన్‌పల్లి
విమల్- బాలానగర్
శ్రీదేవి- చిలకలగూడ
అంబ- మెహదీపట్నం

చీలాపూర్‌కు చేరిన మల్లయ్య మృతదేహం

బెజ్జంకి: మండలంలోని చీలాపూర్ గ్రామానికి చెందిన గాండ్ల మల్లయ్య(50) దుబాయిలో గుండె పోటుతో మృతి చెందిగా బుధవారం మృతదేహం స్వగ్రామానికి చేరుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. మల్లయ్య చాలా సంవత్సరాలుగా దుబాయి వెళ్తున్నక్రమంలో అప్పులు తేరకపోవడంతో 2015లో స్వగ్రామానికి వచ్చి మళ్లీ వెళ్లాడు. దుబాయిలో తను నివాసముంటున్న గదిలో ఉదయం గుండెపోటు రాగా స్థానికులు దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహం స్వగ్రామానికి చేరుకోవడంతో కుటుంబ సభ్యుల, బంధువుల రోదనలు మిన్నంటాయి. మృతుడికి భార్య లలిత, పద్మ, జ్యోతి ఇద్దరు కుమార్తెలున్నారు.


మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు

మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

సాంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

బెజ్జంకి : మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేల ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పేర్కొన్నారు. మండలంలోని గూడెం గ్రామంలో మహిళా సమాఖ్య భవనం, వైకుంఠధామ నిర్మాణ పనులకు జడ్పీటీసీ తన్నీరు శరత్‌రావుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి తన్నీరు హరీశ్‌రావు సహకరంతో మండలంలోని ప్రతి గ్రామంలో మహిళా సమాఖ్య భవనం నిర్మించుకునే అవకాశం లభించిందన్నారు. గూడెం గ్రామంలో 70 శాతం సీసీ రోడ్లు పూర్తి చేశామని, మరో రూ.20 లక్షలతో మిగతా కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఇల్లంతకుంట మండలంలోని గాలిపెల్లి నుంచి గూడెం గ్రామానికి తారు రోడ్డు నిర్మించేందుకు చర్యలు చేపడుతున్నామని వివరించారు. వచ్చే కొద్ది రోజుల్లో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు ఇవ్వడంతో పాటు కా లువల ద్వారా మండలానికి సంపూర్ణంగా సాగు నీరందిస్తామన్నారు. వ్యవసాయానికి దేశంలో ఎక్కడలేని విధంగా రాష్ట్రంలో 24 గంటల పాటు నిరంతర కరెంట్ అందించిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానిదే అన్నారు. గామ అభివృద్ధి నాయకులు, గ్రామస్తులు సమష్టి సహకరంతో కృషి చేయాలని సూచించారు. అనంతరం బేగంపేట గ్రామానికి చెందిన కొరివి నారయణ ఇటీవల మరణించగా ఆయన కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామంలో వై కుంఠధామం, మహిళా సమాఖ్య భవనాలు ఏర్పాటు చేసే విధంగా స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో గ్రామాల వారీగా సమీక్షించారు. స్థలం లేని గ్రామంలో స్థలాన్ని సమకూర్చుకోవలని, రెవెన్యూ సమస్యలుంటే వెంటనే పరిష్కరించి 100 శాతం నిర్మాణలు పూర్తి చేసేల చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఒగ్గ దామోదర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ద్యావ శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రావుల రామకృష్ణారెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు హన్మాండ్ల లక్ష్మారెడ్డి, ఉపసర్పంచ్ లక్ష్మణ్, స్థానిక నాయకుడు శ్రీనివాస్‌గుప్తా, వార్డు సభ్యులు, మహిళ సంఘాల సభ్యులు, నాయకులు ఉన్నారు.



వైకుంఠధామ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రసమయి

సావిత్రిబాయి ఫూలే సేవలు మరువలేనివి

హుస్నాబాద్‌రూరల్ : మహిళల విద్యాభివృద్ధి కోసం సావిత్రిబాయి పూలే చేసిన సేవలు మరువలేనివని పలువురు వక్తలు అన్నారు. హుస్నాబాద్ మండలంలో సావిత్రిబాయి పూలే 187వ జయంతి వేడుకలు బుధవారం పలు సంఘాలు, యూత్ క్లబ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా హుస్నాబాద్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో, అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణంలోని గురుకుల ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి జయంతి వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం పట్టణంలోని పలు వీధుల్లో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అలాగే మండలంలోని పొట్లపల్లి గ్రామంలో తెలంగాణ యువజన విజ్ఞాన సమితి ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకొని పోతారం(ఎస్) ప్రభుత్వ పాఠశాలలో అంబేద్కర్ సేవా సమితి సిద్దిపేట వారి ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులు వీణారాణి, ఉమారాణిలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమాల్లో నాయకులు చుక్క రమేష్, బోనగిరి సదానందం, కల్లెపల్లి మల్లయ్య, మాడిశెట్టి శ్రీధర్, అంబేద్కర్ సేవా సమితి అధ్యక్షుడు శంకర్, బీసీ సంఘం అధ్యక్షుడు పిడిశెట్టి రాజు, బీఎస్పీ నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



హుస్నాబాద్ రూరల్ : పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

కోహెడలో..

కోహెడ: ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే 187వ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పిడిశెట్టి రాజు నిర్వహించారు. సావిత్రిబాయి చిత్రపటానికి సంకల్ప సంస్థ అధ్యక్షుడు వలుస సుభాష్ పూలమాల వేసి అంజలి ఘటించారు. అలాగే తంగల్లపల్లి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాలలో నాయకులు గోవిందు సురేశ్, ముంజ తిరుపతి, అన్వర్, బాలు, ఎల్లయ్య, రాజు, చిరంజీవి, సుమన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



కోహెడ : తంగల్లపల్లి ఉన్నత పాఠశాలలో..

రెండు గ్రామాల్లో పశువులకు టీకాలు

కోహెడ : మండలంలోని తీగలకుంటపల్లి, మైసంపల్లి గ్రామాల్లో బుధవారం పశువైద్యాధికారిణి అర్చనాక్రాంతి సిబ్బందితో పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా టీకాలు వేశారు. మొత్తం రెండు గ్రామాల్లో 146 పశువులకు టీకాలు వేశారు. అలాగే పశువులకు వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల కేంద్రం అధ్యక్షుడు మ్యాకల రజనీకాంత్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

హుస్నాబాద్‌రూరల్ : హుస్నాబాద్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఆవరణలో కంట్రీబ్యూటరీ పెన్షన్ ఉద్యోగులకు పాత పెన్షన్ సౌకర్యం కల్పించాలని, గజ్వేల్‌లో ఈ నెల 7న నిర్వహించనున్న అయుత ధర్మ దీక్ష పోస్టర్‌ను బుధవారం ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్ ఈయూ డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణు, కార్యదర్శులు రవీందర్‌రెడ్డి, లక్ష్మీకాంతరావు, రవీందర్, తిరుపతి పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తాం

వినియోగదారుల గ్రీవెన్స్ చైర్‌పర్సన్ యాదయ్య ■ హుస్నాబాద్‌లో దీర్ఘకాలిక సమస్యలపై ప్రత్యేక కోర్టు

హుస్నాబాద్, నమస్తే తెలంగాణ : విద్యుత్ సమస్యలను తమ దృష్టికి తీసుకు వస్తే 20 నుంచి 40 రోజుల గడువులోగా పరిష్కారం చేస్తామని కంజ్యూమర్స్ గ్రీవెన్స్ చైర్‌పర్సన్ యాదయ్య అన్నారు. బుధవారం హుస్నాబాద్ పట్టణంలోని సబ్‌స్టేషన్ ఆవరణలో వినియోగదారుల దీర్ఘకాలిక సమస్యలపై ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ వినియోగదారులు సమస్యలు ఉంటే ఈ ప్రత్యేక కోర్టులో లిఖితపూర్వకంగా దరఖాస్తు చేసుకుంటే సమస్యను అప్పటికప్పుడూ లేదా 20 నుంచి 40రోజుల్లో పరిష్కారం చేస్తామన్నారు. హుస్నాబాద్ నగరపంచాయతీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య పట్టణంలోని పలు వార్డుల్లో ఇబ్బందికరంగా మారిన విద్యుత్ సమస్యలను ప్రత్యేక కోర్టుకు వివరించారు. ప్రధానంగా ఇండ్లపై నుంచి వెళ్తున్న విద్యుత్ వైర్లను సవరించాలని, రోడ్డుకు ఇరు వైపులా ప్రమాదకరంగా ఉన్న స్థంభాలను తొలించాలని, కొన్ని వార్డుల్లో ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంచెలు లేకపోవడంతో పాటు గద్దెలు ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం విద్యుత్ అధికారులతో సమావేశం నిర్వహించారు. దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కార మార్గం చూపించాలని ఆదేశించారు. కార్యక్రమంలో విద్యుత్ ఫైనాన్స్ మెంబర్ వెన్నం అనిల్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.



సమస్యలు వివరిస్తున్న నగరపంచాయతీ చైర్మన్ చంద్రయ్య

గుణాత్మకమైన విద్యను అందించాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న వీవీ స్వామి

అక్కన్నపేట : విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించాలని రాష్ట్ర మానిటరింగ్ ఆఫీసర్ వీవీ స్వామి అన్నారు. ఈ నెల 3, 4వ తేదీల్లో త్రీ ఆర్సీపై మానిటరింగ్ కార్యక్రమం నిర్వహణలో భాగంగా బుధవారం మండలంలోని అంతకపేట ప్రాథమిక, ఉన్నత పాఠశాల, కేజీబీవీ, మండల కేంద్రంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా వీవీ స్వామి ఆయా పాఠశాలల్లోని విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం పాఠశాలలో 3 ఆర్సీ అమల్లో భాగంగా ప్రారంభ పరీక్ష, అంత్యపరీక్ష పత్రాలు, పిల్లల ప్రగతి, ఉపాధ్యాయుల డైరీ, కాల నిర్ణయ పట్టిక, ప్రధానోపాధ్యాయుల సమీక్ష, ప్రాజెక్టు పనులు, ల్యాబ్ రికార్డులు, ప్రగతి పత్రాల పంపిణీ, సీసీఈ రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట ఎంఈవో అర్జున్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

దేవాలయ నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న గ్రామస్తులు

అక్కన్నపేట : మండలంలోని నందారం గ్రామంలో దుర్గమ్మ దేవాలయం నిర్మాణానికి బుధవారం గ్రామస్తులు భూమిపూజ చేశారు. గ్రామస్తుల సహకారంతో దుర్గమ్మ దేవాలయం నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ భాస్కర్‌నాయక్, ఉపసర్పంచ్ జమ్లా, వార్డుసభ్యులు కనుకయ్య, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ అజ్మీరా తిరుపతినాయక్, నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

బాలవికాస ఆధ్వర్యంలో గ్రామసభ

కోహెడ : మండలంలోని గుండారెడ్డిపల్లి గ్రామంలో బుధవారం గ్రామపంచాయతీ పాలకవర్గం, బాలవికాస గ్రామ అభివృద్ధి కమిటీల ప్రతినిధులు గ్రామ సభ నిర్వహించారు. గ్రామం ఓడీఎఫ్ గ్రామంగా పూర్తి అయినందున మరుగుదొడ్లను వినియోగించాలని తీర్మానించారు. ఆరుబయట మలవిసర్జన చేయరాదని ఈ విషయంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తీర్మానించారు. స్వచ్ఛగ్రామంగా ఉంచాలని నిర్ణయించారు. నాటిన మొక్కలను సంరక్షించాలని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో సర్పంచ్ సుతారి కనుకయ్య, కార్యదర్శి రమేశ్, నాయకులు బర్మ ఎల్లయ్య, సంస్థ ప్రతినిధులు రాజమౌళి, సత్యనారాయణ, వీడీసీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

అనుమతి లేని బోర్ల సీజ్

హుస్నాబాద్‌రూరల్ : మండలంలోని పొట్లపల్లి గ్రామంలో అనుమతి లేకుండా వేసిన రెండు బోర్లను బుధవారం రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. గ్రామంలోని ఊరచెరువులో పోలు కొమురయ్య అనే వ్యక్తి అనుమతి లేకుండా కొద్దిరోజుల క్రితం రెండు బోర్లు వేసుకున్నాడు. ఈ విషయంపై గ్రామస్తులు తహసీల్దార్ విజయ్‌సాగర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో ఆర్ఐ రత్నాకర్‌రెడ్డి క్షేత్రస్థాయిలో విచారణ జరిపి రెండు బోర్లను గ్రామస్తుల సమక్షంలో సీజ్ చేశారు.

కార్యకర్తను పరామర్శించిన శ్రీహరి

కోహెడ : మండలంలోని మైసంపల్లి గ్రామానికి చెందిన టీఆర్ఎస్ కార్యకర్త నరాల కుమార్‌కు ఇటీవల కిడ్నీ ఆపరేషన్ అయినందున బుధవారం టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి పరామర్శించారు. ఆరోగ్య వివరాలను అడిగితెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు. ఆయన వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలున్నారు.

ఘనంగా సావిత్రిబాయ్‌ఫూలే జయంతి

చేర్యాల : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం సావిత్రిబాయ్‌పూలే జయంతి సందర్భంగా జాతీయ మహిళ ఉపాధ్యాయ(అధ్యాపక) దినోత్సవం ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డా.కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకురాలు డా.డి.పుష్ప మాట్లాడుతూ మహిళలు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకుని సమాజ వికాసానికి కృషి చేయాలని, ఉత్తమ ఉపాధ్యాయులు, అధ్యాపకులుగా తయారుకావాలన్నారు. అనంతరం కళాశాలలోని మహిళ అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలో బీడీ కార్మిక సంఘం ఆధ్వర్యంలోనూ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి, కొంగరి వెంకట్‌మావో, పోలోజు శ్రీహరి, ముస్త్యాల ప్రభాకర్, బండకింది అరుణ్‌కుమార్, తాటికొండ శ్రీనివాస్, జయరాములు, శ్రీధర్, పోషయ్య, చందు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి రాష్ట్ర స్థాయి పూలే అవార్డు

చేర్యాల : పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు అందె విజయ్‌కుమార్ రాష్ట్ర స్థాయి పూలే అవార్డు అందుకున్నారు. సావిత్రిబాయ్ పూలే ప్రజా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అవార్డుల పంపిణీ బుధవారం పూర్వపు వరంగల్ జిల్లాలోని హన్మకొండ జరిగింది. ఈ సందర్భంగా సమాజ సేవతో పలు రంగాల్లో విశేషంగా కృషి చేసిన వ్యక్తులకు అవార్డులను అందించారు. వారిలో విజయ్‌కుమార్‌కు అవార్డు దక్కింది.

కొమురవెల్లి : ఐనాపూర్ ప్రభుత్వ పాథమిక పాఠశాలతో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం పి.స్వరూపరాణి మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే చూపిన బాటలో మహిళా సాధికారత కోసం నడుం బిగించిన దీర వనిత సావిత్రిబాయి పూలే అన్నారు. అనంతరం పాఠశాలలో పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయురాలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.భాస్కర్, పి.శోభారాణి, ఎన్.భాపురెడ్డి, కె.కల్యాణి, ఎం. రాజ్యలక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.


కొమురవెల్లి : ఐనాపూర్‌లో ఉపాధ్యాయురాళ్లను సన్మానిస్తున్న దృశ్యం


చేర్యాల : పూలమాలలు వేస్తున్న బీడీ కార్మిక సంఘం నాయకులు


చేర్యాల : అవార్డు స్వీకరిస్తున్న విజయ్‌కుమార్


చేర్యాల : మాట్లాడుతున్న కళాశాల అధ్యాపకులు

రికార్డుల ట్యాంపరింగ్‌పై నేడు విచారణ


శైలజ

మద్దూరు : రెవెన్యూ రికార్డుల ట్యాంపరింగ్(దిద్దుబాటు) చేసినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు నేడు గ్రామంలో విచారణను నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి తహసీల్దార్ జె. శైలజ తెలిపారు. బుధవారం ఆమె తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గ్రామానికి సంభందించిన రెవెన్యూ రికార్డులను గ్రామానికి చెందిన మల్కి సంజీవరెడ్డి తహసీల్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ జమాలుద్దీన్ సహాయంతో ట్యాంపరింగ్ చేసినట్లు గ్రామ రైతులు కలెక్టర్ వెంకట్రాంరెడ్డి, హుస్నాబాద్ ఆర్డీవో శంకర్‌కుమార్‌తో పాటు తనకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు గ్రామంలో ఆర్ఐ సంతోష్‌కుమార్, వీఆర్వో బాలచందర్‌లతో కలిసి విచారణ నిర్వహించనున్నట్లు తెలిపారు. విచారణ అనంతరం ట్యాపంరింగ్‌కు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

మున్నూరుకాపు కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

చేర్యాల : మున్నూరుకాపు సామాజిక వర్గానికి ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బండి పద్మ కోరారు. పట్టణంలో బుధవారం ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు తాడెం రంజిత అధ్యక్షతన జరిగిన సమావేశంలో పద్మ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా మున్నూరుకాపులు ఐకత్య ప్రదర్శించాలన్నారు. ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ మున్నూరు కాపుల ఐక్యత కోసం తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నాయకం మల్లయ్య, పట్టణ సహాయ కార్యదర్శి గాజుల రాజయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు తాడెం కృష్ణమూర్తి, సుక్క చంద్రం, మండల అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, కొట్టె చంద్రమౌళి, జి.శ్రీకాంత్, పాల లక్ష్మీనారాయణ, అవుచెర్ల మల్లేశం, ఎ.కృష్ణ, కె.భాగయ్య, పి.చంద్రం, పి.రవి, పి.వెంకటేశం, ఎ.కిశోర్ తదితరలు పాల్గొన్నారు. అనంతరం ఫిబ్రవరి 2వ తేదీన నిర్వహించే మహాగర్జన బ్రోచర్లను ఆవిష్కరించారు.

జిల్లా సంక్షేమ సంఘం అధ్యక్షురాలిగా రంజిత


రంజిత

మున్నూరుకాపు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలిగా పట్టణ టీఆర్‌ఎస్ నాయకురాలు తాడెం రంజిత ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా మున్నూరుకాపు సంఘాలను బలోపేతం చేస్తానని హామీ ఇచ్చారు.

దేవాదుల కాల్వల్లో చెత్త చెదారం


దేవాదులకాల్వలో వేసిన చెత్త

చేర్యాల : దేవాదుల కాల్వల్లో నిత్యం చెత్తను వేస్తున్న ఘటన కొమురవెల్లిలో నెలకొంటుంది. స్వామి వారి దర్శనం కోసం వచ్చే భక్తులకు గదులు అద్దెకు ఇస్తున్న ఓ సామాజిక సంస్థ గదుల్లో సేకరించిన చెత్తను ఈకాల్వల్లో పడేస్తున్నారు. గోదావరి జలాలలను ఇదే కాల్వల ద్వారా అన్ని చెరువుల్లోకి పంపింగ్ చేస్తుండడం గమనార్హం. దీనిపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఎస్సీ వర్గీకరణ సాధిద్దాం

చేర్యాల/మద్దూరు : ఉద్యమాన్ని తీవ్రతరంచేసి ఎస్సీ వర్గీకరణ సాధించుకుంటామని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు మల్లిగారి యాదయ్య, మండల అధ్యక్షుడు దర్శనం వెంకన్న అన్నారు. మంద కృష్ణ మాదిగన విడుదల కోరుతూ బుధవారం చేర్యాల తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ప్రసాద్, నవజీవన్, బండ అయిలయ్య, కరుణాకర్, హరీశ్‌బాబు ఉన్నారు. ప్రస్తుత సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ మద్దూరు మండల అధ్యక్షుడు సుందరగరి భాస్కర్ డిమాండ్ చేశారు. మండల ఉపాధ్యక్షుడు కొలిపాక కనకస్వామి, మండల ప్రధాన కార్యదర్శి పాకాల ఆదాం, నాయకులు జీడికంటి సుదర్శన్, కొమ్ము భాస్కర్, మధుసూధన్, రాజు, ప్రశాంత్, యాకూబ్ ఉన్నారు.

గీత కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక కృషి


గౌడసంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న రాజలింగంగౌడ్

కొమురవెల్లి : గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగంగౌడ్ అన్నారు. బుధవారం మల్లిఖార్జున స్వామి ఆలయం ఆవరణలో కొమురవెల్లి మండల గౌడసంఘం అధ్యక్షుడు మెరుగు క్రిష్ణాగౌడ్ ఆధ్వర్యంలో గౌడసంఘం క్యాలెండర్–2018ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజలింగంగౌడ్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో హరితహారంలో భాగంగా తాటి, ఈత మొక్కలు నాటి ప్రభుత్వం గీత కార్మికుల ఉపాధిని ప్రోత్సహిస్తుందన్నారు. ఇటీవలే తాటి, ఈత చెట్ల పన్నును సైతం రద్దు చేసిందని గుర్తుచేశారు. కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న జిల్లా అధ్యక్షుడు ముత్యం నర్సింహులుగౌడ్, మండల గౌరవఅధ్యక్షుడు పుల్లం భిక్షపతిగౌడ్, గౌడసంఘం మండల నాయకులు తళ్లపల్లి బాలరాజుగౌడ్, కొయ్యడ శ్రీనివాస్‌గౌడ్,బుడిగె గురువయ్యగౌడ్, బత్తిని నర్సింహులుగౌడ్ యూత్ అధ్యక్షుడు బుడిగె రమేశ్‌గౌడ్‌తో పాటు 9 గ్రామాల గౌడసంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

గీత కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవాలి

ఇటీవల తాటిచెట్టుపై నుంచి కింద పడి గాయలపాలైన మర్రిముచ్చాల గ్రామానికి చెందిన పుల్లం తిరుపతిగౌడ్ కుటుంబాన్ని ఆదుకోవాలని సర్ధార్ సర్వాయి పాపన్న సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ముత్యం నర్సింహులుగౌడ్, కొమురవెల్లి మండల గౌడసంఘం మండల అధ్యక్షుడు మెరుగు క్రిష్ణాగౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం కొమురవెల్లి మండల గౌడ సంఘం నాయకులతో కలిసి పుల్లం తిరుపతిగౌడ్ పరామర్శించారు.

ఆధునిక టెక్నాలజీ పోలీసుల సొంతం


సిబ్బందికి సూచనలు చేస్తున్న ఏసీపీ

చేర్యాల : ఆధునిక సాంకేతిక వ్యవస్థ పోలీసుల సొంతమని, దానిపై అవగాహన పెంచుకోవాలని హుస్నాబాద్ ఏసీపీ మహేందర్ సూచించారు. పట్టణంలోని సీఐ కార్యాలయంలో బుధవారం రాత్రి స్టేషన్ పోలీస్ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రజలకు సంపూర్ణ రక్షణ కల్పించడమే పోలీసుల లక్ష్యం కావాలని కోరారు. సమావేశంలో సీఐ చంద్రశేఖర్, సిబ్బంది ఉన్నారు.

పంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణ


విచారణ నిర్వహిస్తున్న ఎంపీడీవో శ్రీనివాసవర్మ

మద్దూరు : పంచాయతీ నిధుల దుర్వినియోగం ఫిర్యాదుపై డీపీవో ఆదేశాల మేరకు వల్లంపట్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాసవర్మ బుధవారం విచారణ నిర్వహించారు. ప్రధానంగా చెరువులోని తుమ్మ చెట్లను అమ్మితే వచ్చిన డబ్బులతో పాటు, వాటర్‌ప్లాంట్ నిర్వహణతో సమకూరిన డబ్బులను పంచాయతీ ఖాతాలో జమచేయలేదని, 14వ ఆర్థిక సంఘం నిధులను సక్రమంగా ఖర్చు చేయలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. నిబందనల మేరకు నిధులను వినియోగించినట్లు సర్పంచ్ గూళ్ల ఆనందం, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ విచారణలో వెల్లడించారు.

ఉద్యమకారులకు సముచిత స్థానం



ఎర్రోల్ల శ్రీనివాస్‌ను అభినందిస్తున్న మహేశ్, చంటి తదితరులు

కొమురవెల్లి : సీఎం కేసీఆర్ ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పిస్తున్నారని టీఆర్‌ఎస్ మైనార్టీ మండల అధ్యక్షుడు ఎండీ అర్షద్‌అలీ, యూత్ ప్రధానకార్యదర్శి పుట్ట కనకరాజు అన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ ఉద్యమంలో కేసీఆర్ వెంట నడిచిన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియమించడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సార్ల సురేశ్, శివలింగు ప్రశాంత్, ఆరెళ్ల మహేశ్, బచ్చల పర్శరాములు, కరుణాకర్ తదితరులు ఉన్నారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను బుధవారం హైదరాబాద్‌లో ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు టీఆర్‌ఎస్వీ మండల అధ్యక్షుడు ఏర్పుల మహేశ్ తెలిపారు.

ఉద్యమకారులకు పూర్తి న్యాయం

చేర్యాల : తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరి సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయమని టీఆర్‌ఎస్వీ మండల అధ్యక్షుడు మంగోలు చంటి అన్నారు. మంగోలు చంటి ఆధ్వర్యంలో పట్టణ, మండల టీఆర్‌ఎస్వీ నాయకులు రాష్ట్ర ఎస్సీఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోల్ల శ్రీనివాస్‌ను బుధవారం హైదరాబాద్‌లో కలిసి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు. ఎర్రోల్ల శ్రీనివాస్‌ను కలిసిన వారిలో స్థానికనాయకులు పెంబర్ల రాజశేఖర్, రావుల అజయ్, వెల్దె భాను, రవి, నాగరాజు, అఖిల్, కొక్కండ రవీందర్ ఉన్నారు.

రైతుల త్యాగాలు మరువలేనివి

కలెక్టరేట్, నమస్తే తెలంగాణ : జిల్లాలో ప్రాజెక్టులు, కాల్వల కోసం భూములిచ్చిన రైతన్నల త్యాగాలు మరువలేనివని, కాల్వల నిర్మాణానికి భూములిచ్చి సహకరించిన వారందరికీ తగిన న్యాయం చేస్తామని కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో బెజ్జంకి మండలం గుండారం, కల్లెపల్లి, వడ్లూరు, బేగంపేట గ్రామాల్లో కాల్వల కింద భూములు కోల్పోతున్న రైతులతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కాళేశ్వరం ప్రాజెక్టులోని అంతగిరి రిజర్వాయర్ నిర్మాణంలో 10 ప్యాకేజీ కెనాల్ డి-7 డిస్ట్రిబ్యూటరీ కాల్వ కోసం బెజ్జంకి మండలం గుండారం గ్రామంలో 46 ఎకరాల మేర భూసేకరణ చేయాల్సి ఉంది. ఈ భూసేకరణతో కాల్వల ద్వారా 4 వేల ఎకరాలకు సాగునీరు అందనుందని కలెక్టర్ రైతులకు వివరించారు. ఈ విషయమై గుండారం గ్రామానికి చెందిన 40 మంది రైతులు, వడ్లూరు, బేగంపేట, కల్లెపల్లి గ్రామాల భూనిర్వాసితులను భూములు ఇచ్చేందుకు కలెక్టర్ వారిని ఒప్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కోసం సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావులు సాగునీటి ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకొని రైతులకు భూసేకరణ చట్టానికి లోబడే పరిహారాన్ని అందిస్తున్నామన్నారు. జిల్లాలో 400 గ్రామాలకు గానూ 270 గ్రామాల్లో భూసేకరణ చేస్తున్నామని, ఇప్పటి దాకా 40 వేల ఎకరాల భూమి సేకరించామని, ఇంకా 10,530 భూమిని సేకరించాల్సి ఉందని వివరించారు. ఇందుకు రైతులు సహకరించాలని, అందరికీ ప్రభుత్వం తగిన న్యాయం చేస్తుందని భరోసా ఇచ్చారు.

నేనూ రైతు బిడ్డనే.. మీ అంగీకారంతోనే భూసేకరణ

నేనూ రైతు బిడ్డనేనని.. మీ ఆవేదన, మీ బాధ నాకు తెలుసు.. మిమ్మల్ని ఒప్పించి, మెప్పించి మీ వద్ద నుంచి ఇష్టపూర్వకంగానే భూమి సేకరించాల్సిన బాధ్యత నాపై ఉందని కలెక్టర్ చెప్పారు. రైతుల శ్రేయస్సు కోసమే ప్రభుత్వం జలాశయాలు నిర్మిస్తున్నదని, ఇందుకోసం మిమ్మల్ని ఒప్పించి చేస్తేనే నాకు సంతోషంగా ఉంటుందని, కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి రైతులకు చెప్పారు. మీరు చేస్తున్న త్యాగం వల్ల మీ గ్రామాల్లో అనేక మందికి లాభం చేకూరనుందని, మీ గ్రామాల అభివృద్ధికి పూర్తి స్థాయి తోడ్పాటునందిస్తానని, వారం రోజుల్లో నష్టపరిహారం చెక్కులను అందజేస్తామని రైతులకు కలెక్టర్ వెల్లడించారు. కార్యక్రమంలో జేసీ పద్మాకర్, బెజ్జంకి తహసీల్దార్ శ్రీనివాస్, కల్లెపల్లి, గుండారం, బేగంపేట గ్రామాల ప్రజాప్రతినిధులు, ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

- కాల్వల భూసేకరణకు సహకరించిన రైతులందరికీ న్యాయం చేస్తాం
- కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి
- మూడు గ్రామాల రైతులతో చర్చలు సఫలం



రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి



వెజ్, నాన్‌వెజ్ మార్కెట్‌యార్డు నిర్మాణం

అధునాతనం.. ఆదర్శం..

- గజ్వేల్ సమీకృత మార్కెట్ నిర్మాణం ఫిబ్రవరిలోగా పూర్తి
- కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి

గజ్వేల్, నమస్తే తెలంగాణ: అత్యాధునిక సదుపాయాలతో దేశంలోనే అధునాతనంగా గజ్వేల్ వెజ్ అండ్ నాన్‌వెజ్ సమీకృత మార్కెట్ యార్డును నిర్మిస్తున్నట్లు కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి పేర్కొన్నారు. మార్కెట్‌యార్డు నిర్మాణ పనులను బుధవారం పరిశీలించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఫిబ్రవరిలోగా మార్కెట్ పూర్తవుతుందని ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించినట్లు పేర్కొన్నారు. మార్కెట్‌లో కూరగాయలు, మాంసం, పూలు, పండ్ల దుకాణాలు వేర్వేరుగా నిర్మించడం జరుగుతుందని విశాలమైన రోడ్లు, ఇన్..అవుట్ గేట్లు, పార్కింగ్ ప్రదేశం ఏర్పాటు చేయడం జరుగుతున్నదన్నారు. భారీ ట్రక్కులు, కూరగాయల లోడ్లతో వచ్చివెళ్లడానికి అనుకూలంగా ప్రత్యేక సౌకర్యాలు కల్పించడం జరుగుతున్నదన్నారు. అన్ని రకాల సౌకర్యాలకు అధునాతన, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. గజ్వేల్ సమీకృత మార్కెట్‌యార్డు రాష్ట్రంలోనే కాకుండా దేశంలో ఆదర్శంగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఇప్పటికే వివిధ ప్రాంతాల నుంచి ప్రతినిధులు గజ్వేల్ మార్కెట్ యార్డు నిర్మాణ పనులను పర్యవేక్షించి వెళ్తున్నారన్నారు. నిర్మాణ పనుల్లో ఆర్కిటెక్చర్ ప్రమాణాలతో అత్యంత అధునాతనంగా నిర్మించడానికి చర్యలు చేపడుతున్నామన్నారు. పనులపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నాణ్యతా ప్రమాణాలపై తగు జాగ్రత్తలు వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఫిబ్రవరి లోగా పూర్తి చేసి వినియోగంలోకి తేవాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అంతకుముందు నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. పలు అంశాలలో తగిన సూచనలు చేశారు.

పెండింగ్ పనులకు షార్ట్ టైం టెండర్

గజ్వేల్ దవాఖానలో నిర్మాణ పనుల పెండింగ్‌పై కలెక్టర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సుమారు రూ. 51లక్షల వ్యయంతో కూడిన పెండింగ్ పనుల కోసం షార్ట్‌టైం టెండర్‌ను పిలువనున్నట్లు పేర్కొన్నారు. నిర్మాణ పనుల్లో సదరు కాంట్రాక్టర్ ఆలస్యం చేయడం వల్ల వెంటనే పూర్తి చేయడానికి సంబంధిత శాఖ ఎస్‌ఈ తదితరులకు సూచనలు చేయడం జరిగిందన్నారు.

'డబుల్' ఇండ్ల నిర్మాణ స్థల పరిశీలన

రింగ్‌రోడ్డు, డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలకు కలెక్టర్ స్థల పరిశీలన చేశారు. మల్లన్నసాగర్ భూనిర్వాసితులకు ముట్రాజ్‌పల్లి శివారులో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం చేపట్టడానికి ప్రణాళిక సిద్ధమైందన్నారు. ముట్రాజ్‌పల్లిలో పెద్ద మొత్తంలో డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం చేపట్టడంతో ఈ ప్రాంత రూపురేఖలు మారుతాయన్నారు. లింగారాజుపేట హౌసింగ్ కాలనీ, సంగాపూర్, ఎడ్యుకేషన్‌హబ్, ఐవోసీ తదితర ప్రాంతాలన్నీ కలిసి కొత్త నగరంగా గజ్వేల్ మారుతుందన్నారు. అనంతరం తున్కిబొల్లారం ప్రాంతాల్లో జరుగుతున్న భూసేకరణపై అధికారులు, స్థానికులతో చర్చించారు. కొండపోచమ్మ జలాశయం నిర్మాణంలో ముంపుకు గురవుతున్న గ్రామాలు బైలంపూర్, మామిడ్యాల, తానేదార్‌పల్లి ప్రజలకు ప్రత్యామ్నాయంగా తున్కిబొల్లారం గ్రామ సమీపంలో అత్యాధునిక సౌకర్యాలతో డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం చేపడుతున్న పనుల పురోగతి, లేఅవుట్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జేసీ పద్మాకర్, గజ్వేల్ ఆర్డీవో విజయేందర్ రెడ్డి, తహసీల్దార్ నిర్మల, ఆర్కిటెక్ట్ ప్రశాంత్, బైలంపూర్, మామిడ్యాల, తానేదార్‌పల్లి గ్రామస్తులు ఉన్నారు.



తున్కిబొల్లారంలో 'డబుల్' ఇండ్ల నిర్మాణంపై అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్